17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 02 జూలై 2024 | పేజీలు 18

మాది మాటల ప్రభుత్వం కాదు..

# చేతల ప్రభుత్వం

## ప్రజల మనసుల్లో నిలిచేలా తమ ప్రభుత్వం పని చేస్తుంది

- పండగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా కింద పెన్షన్ల పంపిణీ చేపట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ఉదయం 6 గంటలకే పెన్షన్ల పంపిణీకి శ్రీకారం
- రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్
- ఉరవకొండ పట్టణంలోని పాతపేట శ్రీ



ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఆర్థిక శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, తదితరులు

ఉరవకొండ, మేజర్ న్యూస్ :

మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వమని, పండగలాంటి వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని రాష్ట్ర ఆర్థిక మరియు

మిగతా 3లో



మద్దతుగా ఉన్న నేతల వివరాల సేకరణకు శ్రీకారం

- వైద్యులు, పలువురు ప్రముఖులు భో “ పెట్టుబడులపై నిశిత పరిశీలన
- చర్యలకు ఏపీ ఏసీబీ, విజిలెన్స్ సైతం సంసిద్ధం
- కుల, ప్రజా సంఘాలు ఆధారాలతో ఆందోళనలకు సన్నద్ధం

కథనం-4

# రూ. 100 కోట్ల నల్లధనంపై... ఏపీ ఇంటెలిజెన్స్ ఆరా!?

నెరవేరనున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నల్లధనం వెలికితీత

ఇది హా హా హా.. సిటీలోనే రూ. 100 కోట్ల నల్లధనంలో తాజా వ్యవహారం

రాప్తాడు, మేజర్ న్యూస్ :

ఇందులోని కొందరు ప్రముఖ అధికారులు, పలు పార్టీలకు చెందిన నేతలు హా హా హా సిటి వెంచర్ కు చెందిన కార్బన్ మొబైల్స్, గోల్డెన్ గ్లోబ్ ముఖ్యులు స్థానికంగా ఉన్న ఓ ముఖ్య ప్రజాప్రతినిధిని ( మాజీ ఎమ్మెల్యే) పట్టుకొని అనంతపురం జిల్లాలో ఉన్న పలువురు ప్రముఖుల నుండి దాదాపు రూ.100 కోట్లకు పైగా

03

**డబ్బు.. డబ్బు.. డబ్బు.. డబ్బు..**

నిద్ర లేచింది మొదలు నిద్రపోయే వరకు నిత్యం పరిస్తున్నారు వారంతా మనీ మంత్రం. మరి పోయేటప్పుడు ఏమి కట్టుకొని పోతారో గానీ, జనం మీద పడి కొందరు, ప్రభుత్వ భూములను కలుపుకొని అమ్మేస్తూ, ప్రభుత్వ ఖజానాకు పన్నుల రూపేణా చెల్లించాల్సి నవి చెల్లించకుండా మరికొందరు ఇలా ఎవరికి వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కు తెలియకుండా లెక్కలేనంత నల్ల ధనాన్ని సంపాదించేశారు. ఈ నల్లధనం దాచుకోవడానికి వారంతా పడుతున్న ( సమాజంలో గొప్ప వారిగా పరిచయమున్న ) తీరు అనిర్వచనీయం.



## ప్రతి ఒక్కరికి ఇంటి తలుపు తట్టి సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ

గత మూడు నెలలతో కలిపి రూ.7వేల నుంచి 15వేల వరకు పంపిణీ

- మీరు పెట్టిన బిక్షే నాకు మంత్రిపదవి
- ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే బాధ్యత నాదే : సత్యకుమార్ యాదవ్
- రూ.35 నుంచి రూ.4వేలకు పింఛన్ను పెంచిన ఘనత ఎన్డీఏదే-పరిటాల శ్రీరామ్

ధర్మవరం మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన హామీ మేరకు పెంచిన సామాజిక భద్రతా పింఛన్లను ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి పంపిణీ చేసి ఒక పండుగలా తీసుకురావడం జరిగిందని వైద్యఆరోగ్యశాఖ మంత్రిసత్యకుమార్యాదవ్ పేర్కొన్నారు. సోమవారం సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని

02



ప్రతి ఇంటికి

## పండుగ వచ్చింది

పెన్షన్ పండుగతో సంక్షేమ పథకాల ప్రారంభం

- 65లక్షల మందికి పైగా ఇళ్లలో పండుగ రోజు ఇదిలి
- ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు రూ.7వేలు అందించారు
- ప్రతి ఒక్కరి కళ్లలో ఇవాళ ఆనందం కనిపిస్తోంది
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు పంపిణీ చేస్తాం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే పరిటాల సునీత భరోసా
- రాప్తాడు నియోజకవర్గంలో ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ
- ఆత్మకూరులో పాల్గొన్న ఎంపీ పార్థసారథి

అనంతపురం, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఒకే రోజు 65,18,496 మంది పెన్షన్ లబ్దిదారుల ఇళ్లలో చంద్రబాబు ఒక పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చారని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో పింఛన్ల పంపిణీ ఆట్టహాసంగా సాగింది. పరిటాల సునీత

02



## నమ్మకానికి చిరునామా చంద్రబాబు..

ఇచ్చిన మాట ప్రకారం రూ.7వేలు ఇంటింటికీ ఇస్తున్నాం

ప్రతి పింఛన్ దారుని ఇంటిలో పండుగ కనిపిస్తోంది

04

## “ప్రజా సమస్యల పరిష్కార వేదిక”లో వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

### జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

అనంతపురం, మేజర్ న్యూస్

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 344 ఫిర్యాదులను జిల్లా జాయింట్ కలెక్టర్ స్వీకరించడం జరిగింది.ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిపిఎం ఆనంద్, ఎస్డిసి శిరీష, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ “ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలన్నారు. ఈ విషయమై అధికారులు ప్రత్యేక దృష్టి సారించా



లన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, ఏపీఎస్పీ డీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, హెచ్ఎల్సి ఎస్ఈ రాజశేఖర్, డిటిసి వీర్రాజు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, డిసిఓ అరుణకుమారి, డిఎస్ఓ శోభారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి పండుగ వచ్చింది

▸▸ మొదటి పేజీ తరువాయి



నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో స్వయంగా పాల్గొన్నారు. ముందుగా ఆత్మకూరు మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ పార్థసారథి గారితో కలసి పాల్గొన్నారు. పింఛన్ లబ్ధిదారులతో కలసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి స్వయంగా పింఛన్లు అందించారు. అలాగే పింఛన్ల పెంపు పై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత అనంతపురం రూరల్ మండలం, రాచానపల్లి, రాప్తాడు, కనగానపల్లి మండలం మామిళ్లపల్లి, చెన్నేకొత్తపల్లి, రామగిరి మండల కేంద్రాలతో పాటు తన స్వగ్రామం వెంకటాపురంలో కూడా పింఛన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వెంకటాపురంలోని పెన్షన్ దారులు తమ పెన్షన్ నుంచి అమరావతి నిర్మాణం కోసం 30వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. రాప్తాడులో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో త్రాగునీటి శుద్ధజల కేంద్రం ప్రారంభించారు, అలాగే సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ ఒక పండుగ వాతావరణం కనిపిస్తోందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు 7వేల రూపాయలు జూన్ 1వ తేదిన ఇంటి వద్దకే అందిస్తున్నారన్నారు. ఈ రోజు పింఛన్లు పంచేటప్పుడు ప్రతి ఒక్కరి కళ్లలో ఆనందం కనిపిస్తోందన్నారు. అప్పట్లో ఎన్టీఆర్ 35 రూపాయలతో సామాజిక భద్రతా పింఛన్లను పంపిణీని మొదలు పెట్టారన్నారు. ఆ తర్వాత దానిని అంచలంచెలుగా నాలుగు వేల వరకు తీసుకెళ్లిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. గత ప్రభుత్వంలో జగన్ రెడ్డి మూడు వేల రూపాయలు ఇస్తామని చెప్పి.. ఏడాదికి 250రూపాయలు పెంచుతూ ప్రజలను నిరాశకు గురి చేశారన్నారు. గత ప్రభుత్వంలో అర్హత లేకుండా చాలామంది పింఛన్ తీసుకున్నారని... అలాగే టీడీపీ సానుభూతిపరులని పింఛన్లు రద్దు చేశారన్నారు. నియోజకవర్గంలో అర్హత ఉన్న ప్రతి ఒ?క్కరికీ పింఛన్లు అందిస్తామని.. పార్టీలు, వర్గాలు చూడమని స్పష్టం చేశారు. మరోవైపు ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ 13 లక్షల కోట్లు అప్పులను జగన్ రెడ్డి మిగిల్చిపోయారన్నారు. ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు. ఇవాళ పింఛన్ల పంపిణీతో మా హామీలు నెరవేర్చడంతోనే పింఛన్ల పంపిణీ ప్రారంభమైందన్నారు. దశలవారీగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు.

## ఏటీఎంలోకి వస్తున్న గాడిదలు... ఏటీఎంలోకి వెళ్లాలంటే భయపడుతున్న ప్రజలు




కనేకల్లు మేజర్ న్యూస్ : ఇదేమిటి ఏటీఎంలోకి గాడిదలు వస్తున్నాయి. డబ్బు కోసమా అని పొరపాటు పడద్దండి. ఈ ఏటీఎంలో మనుషులకే డబ్బులు కరువోయినాయి. గాడిదలకు ఎక్కడ తెస్తారు లెండి అంటున్నారు స్థానికులు. కనేకల్ మండల కేంద్రం శ్రీ చిక్కనేశ్వర్ స్వామి దేవాలయం ఎదురుగా ఉన్న ఇండియన్ ఏటీఎం సెంటర్లోకి వరుసగా గాడిదలు వస్తూ ఉన్నాయి. మనసులు వెళ్లాలంటేనే గాడిదలను చూసి భయపడుతున్నారు. ఈ ఏటీఎంలో మనసులకే డబ్బులు తక్కువ వస్తుంటే గాడిదలకు ఎక్కడినుండి తెచ్చేది అంటూ ఖాతాదారులు హాస్యం ఆడుతున్నారు. ఏటీఎం పెట్టి డబ్బు సంపాదనే ప్రధాన ధ్యేయంగా చూస్తున్నారు తప్ప ఏటీఎంలోని గార్డు సౌకర్యాలపై యాజమాన్యాలు చొరవ తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా యాజమాన్యం ఏటీఎం లోకి గాడిదలు రాకుండా గార్డును నియమించి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## 22వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ పెన్షన్ల కానుకను సోమవారం పెన్షన్లు పెంపు కార్యక్రమంలో భాగంగా పట్టణంలో 22వ వార్డ్ నందు గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు అవ్వ తాతలకు, వితంతువుకు రూ. 7వేలు, వికలాంగులకు రూ. 6వేలు పెన్షన్‌ను పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ మాజీ కౌన్సిలర్ యాస్మిన్, బిజెపి నాయకులు కొలిమి రామాంజనేయులు, నూర్ భాషా, వలి భాష, కె.శ్రీనివాసులు, గుజిరి సురేష్, బి సూర్యనారాయణ, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు మరియు సచివాలయం సిబ్బంది, అధికారులు, వార్డులోని ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి ఇంటి తలుపు తట్టి సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ

▸▸ మొదటి పేజీ తరువాయి



నిర్వహించి పండుటాకుల్లో ఆనందాన్ని కురిపించారు. ఈ పింఛన్ల పంపిణీ ని ధర్మవరం నియోజకవర్గ టీడీపీఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకంమధుసూదన్రెడ్డిలతో కలిసి మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎంతో అట్టహాసంగా ప్రారంబించారు. మొదట బత్తలపల్లి మండలం వేల్పుమడుగు గ్రామంలో పంపిణీ కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. అనంతరం ధర్మవరం మండలం నాగలూరు. పట్టణంలోని 19, 35, 36, 6,7 వార్డులలో పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ధర్మవరంనియోజకవర్గ వ్యాప్తంగా 48.022 మందికి పింఛన్లను పంపిణీచేయడం జరిగిందన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో, వార్డుల్లో మంత్రి, పరిటాలశ్రీరామ్, చిలకంమధులకు గజమాలతోపాటు హారతులుపట్టి స్వాగతంపలికారు. అదే విధంగా ప్రదానిమోదీ, సీఎం చంద్రబాబు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రిసత్యకుమార్యాదవ్ మాట్లాడుతూ... ధర్మవరం నియోజకవర్గ ప్రజలు పెట్టిన బిక్షే నన్ను మంత్రి పదవివరకు తీసుకెళ్లిందని, అటువంటి ధర్మవరానికి ఎంత ఇచ్చిన మీ రుణం చిన్నదేనన్నారు. డయేరియా, మలేరియావంటి సీజనల్ వ్యాధులు రాష్ట్ర వ్యాప్తంగా ఉండటం వల్ల రాజదానిలో ఎక్కువగా ఉండాల్సి వచ్చిందన్నారు. విద్య, ఉద్యోగ కల్పనవంటి మీ కిచ్చినమాటను నిలబెట్టుకుంటానని ఆయన పేర్కొన్నారు. ఆర్బిఐకి రూ. 6వేల కోట్లు ఆరోగ్యశాఖ నుంచి బకాయిలు చెల్లించాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులున్నా ప్రజలపై ఆ భారం మోపమని ప్రజాప్రభుత్వ దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు దార్శనికులు అయిన నరేంద్ర, చంద్రబాబునాయుడులను ఆదరించారని మీ నమ్మకాన్ని వమ చేయరన్నారు. గత ప్రభుత్వంలో ఆర్థిక విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గాడిన పెట్టాలంటే కొంతకాలంపడుతుందన్నారు. వచ్చే పథకాలు ఏ వర్గానికి కొమ మ్మకాయకుండా ఆర్థిక వివక్ష చూపకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వడంజరుగుతు ందన్నారు. ప్రభుత్వం, అదికారులు, ఎన్డీఏ కార్యకర్తల బాగస్వామ్యంతో పింఛన్ల పం పిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేయడంజరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4408 కోట్ల రుపాయిలు సామాజిక భద్రతా పింఛన్లకు కేటాయించారన్నారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.... ప్రభుత్వం, అదికార యంత్రాంగం కలిసి ఏర్పాటుచేసిన మొదటి కార్యక్రమం సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీతో మె దలుకావడం ఆనందంగా ఉందన్నారు. ఇదొక గొప్ప కార్యక్రమమని ప్రజలకు ప్రభుత్వానికి దన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. నందమూరి తారకరామారావు రూ. 35తో ప్రారంబించిన పించన్న చంద్రబాబునాయుడు రూ. 4వేలకు పెంచడం అబినందనీయమన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు, ప్రజల్లోతిరుగుతూ ప్రజాసమస్యలు తీర్చడమే తమ మొదటి ధ్యేయమన్నారు. రాష్ట్రం వెనుకుబాటు తనాన్ని సరిచేస్తూ రాష్ట్రప్రగతికి ముఖ్యఅజెండాతో ముందుకు వెళ్తామన్నారు. సామాజిక భద్రతా పంచనపంపిణీ ఒక పండుగలా నిర్వహించడం అవ్వతాత కళ్లల్లో ఆనందాన్ని ఎన్నడూ విధంగా చూడటం తనకెంతో అనుభూతి నిస్తోం దన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకట శివరామిరెడ్డి, మున్సిపల్ కమీషనర్ రాం కుమార్, డీఎస్పీ శ్రీనివాసులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వైద్యులు దేవునితో సమానం

### ఎన్సీసీ ఆఫీసర్ వై రామాంజనేయులు



పామిడి, మేజర్ న్యూస్ : వైద్యులు దేవునితో సమానమని టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్సీసీ ఆఫీసర్ వై రామాంజనేయులు పేర్కొన్నారు. పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సోమవారం టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్సీసీ ఆధ్వర్యంలో జాతీయ డాక్టర్లదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తల్లి జన్మనిస్తే వైద్యయలు పునర్జన్మనిస్తారని అభివర్ణించారు. అలాంటి వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదన్నారు. వైద్యులను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్సీసీ విద్యార్థులు వైద్యులకు గౌరవవందనం చేశారు.

## ఉండ బండ వీరభద్ర స్వామి ఆలయ హుండీల ఆదాయం రూ.9లక్షల77వేలు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలోని విడపనకల్లు మండలం పాల్తూరు ఉండ బండ వీరభద్ర స్వామి ఆలయ హుండీల ఆదాయాన్ని సోమవారం లెక్కించినట్లు ఆలయ అధికారి సాకే రమేష్ బాబు తెలిపారు. స్వామి దర్శనార్థం ఆలయానికి వచ్చిన భక్తులు కానుకల రూపంలో హుండీలో సమర్పించిన నగదును లెక్కించినట్లు చెప్పారు. 8 నెలల కాలంగా భక్తులు ముడుపులుగా హుండీల్లో వేసిన మొత్తాలను ఉదయం నుంచి సాయంత్రం వరకు లెక్కించినట్లు ఆలయ అధికారి తెలిపారు. దేవదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి బి. అక్కిరెడ్డి పర్యవేక్షణలో స్వామి వారి కానుకలను లెక్కించగా ఆలయానికి రూ. 9,77,500ల ఆదాయం సమకూరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది లీలావతి, పురుషోత్తం, మంజునాథ్, సాయినాథ్, పరమేష్, భక్తులు వన్నూరు స్వామి, ప్రకాష్ గౌడ్, గంగాధర్ స్వామి, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్, సిబ్బంది, వీరభద్ర స్వామి అన్నదాన సేవా సమితి సభ్యులు, పాల్తూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.





## పెంచిన పింఛన్ అవ్వాతాతలకు అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని

### పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ

### ఎమ్మెల్యే అమిలినేనికి ఘన స్వాగతం పలికిన తెలుగుదేశం పార్టీ నాయకులు, పింఛన్ దారులు

శెట్టూరు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయం ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం అని భావించి ప్రజలకు అండగా ఉండాలని వారి కష్ట సుఖాల్లో తోడు ఉండాలాని భావించి మొదటి సారి పింఛన్ అందించారని అదే స్ఫూర్తితో నేడు తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ నేటి ఉదయం నుంచి



పెంచిన పింఛన్ మొత్తం మూడు నెలలది 3000 రూపాయలు, ప్రస్తుత పింఛన్ 4000 రూపాయలు కలిపి మొత్తం 7000 రూపాయలు లబ్ధిదారుల ఇళ్ల వద్దకే నేరుగా వెళ్లి అందజేసే కార్యక్రమాన్ని అనంతపురం జిల్లా శెట్టూరు మండలం లక్ష్మంపల్లి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ప్రారంభించారు. ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లు పంపిణీకి ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ నియోజకవర్గంలోని రోడ్లు, బీటీపీ కాలువ పనులు పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.100కోట్ల నల్లధనంపై... ఏపీ ఇంటెలిజెన్స్ ఆరా!?

▸▸ మొదటి పేజీ తరువాయి



నల్లధనాన్ని ఈ వెంచర్ లోకి ఆహ్వానించారు.

ఆయన మద్దతుతో ఈ బిల్డర్లు పలు రకాలుగా( ఫారెన్ లిక్కర్, అందమైన మగువలతో విదేశీ విహారాలు ) ఆశ చూపి హా.. హా.. హా సిటీలోని వెంచర్లో ఫ్లాట్లు, విల్లాలను చక్కగా అమ్మే శారు. మొన్నటివరకు వైసీపీ జెండా పట్టుకున్న వీరు ప్రభు త్వం మారిపోగానే వీరు చినబాబు, పెద్దబాబు నామ జపంతో ఏకంగా ఈ ఊబిలోకి సౌమ్యుడైన మంత్రి కేశవ్ నే లాగాల ని చూశారు. ఆయన తమకు మద్దతుగా ఉన్నాడని, తమను ఎవరు ఏమి చేయలేరని, ఇక ఈ నల్లధనం విషయంలో ఆయనే తమను కాపాడుతారని అందరికీ తెలిసేలా రూ.లక్ష లు ఖర్చుపెట్టి మూడు అక్షరాల ఓ ప్రముఖ దినపత్రికలో ప్రకటనలు కూడా ఇచ్చారు.



ఇక తమకు తిరుగులేదని భావించారు... అయితే ఈ నల్లధనం విషయం ఆ నోట ఈ నోట పడి 'మేజర్ న్యూస్' "నేటి దినపత్రిక సూర్య" బృందం చెవిన పడడంతో పూర్తిస్థాయిలో ఈ నల్లధనంపై తమదైన రీతిలో విచారణ చేయగా ఎన్నో ఆధారాలతో పాటు పలు విషయాలు కూడా ఇలా బహిర్గతం అయ్యాయి.

### వరుస కథనాలతో అందరికీ తెలిసేలా...

నల్లధనం రూ.100 కోట్లు అంటూ ప్రచురితమైన మొదటి కథనంతో "లబ్ డబ్ డబ్ వైద్యులు!, అంటూ పలువురు ప్రముఖ వైద్యుల అక్రమాస్తుల చిట్టాను ఆధారాలతో పాటు బహిర్గతం చేసాం. దాని అనంతరం ఈ కథనాన్ని కంటిన్యూ చేస్తూ తాజా సమాచారంతో "ఆట కదా కేశవా?" కాక ఈ వెంచర్ కేక రూ.100 కోట్ల నల్లధనంలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన ఓ తాజా మంత్రి పేరుతో అక్రమ ఆస్తిపరులను కాపాడుకుంటున్నారంటూ మరికొన్ని ఆధారాలు జత చేసి ప్రచురించడం జరిగింది. దీని అనంతరం "హా హా హా సిటీ, ఆదాయపు పన్ను శాఖకు రూ, పాతిక కోట్లకుపైగా పంగనామం" అంటూ పూర్తి వివరాలుతో మరో కథనం ప్రచురించాము మొత్తం పాఠకులకు, ఏపీలోని పలువురు ప్రజా ప్రతినిధులకు అధికారులకు తెలిసేలా ప్రచురితమైన ఈ కథనంపై సర్వత్రా చర్చ నడిచింది.

### ఏపీ ఇంటెలిజెన్స్ ఆరా !..

### ఏసీబీ విజిలెన్స్ సైతం చర్యలకు సన్నద్ధం!!

అనంతపురం రూరల్ పరిధిలోని రాప్తాడు నియోజకవర్గంలో దాదాపు 100 ఎకరాలకు పైగా ఉన్న భూమిలో ఏర్పాటైన ఆ వెంచర్లో పలువురు ప్రముఖులు, వైద్యులు, పలు పార్టీలకు చెందిన నేతలు ప్రభుత్వానికి లెక్కలు చూపని నల్లధనాన్ని అందులో పెట్టారని 'మేజర్ న్యూస్' ప్రముఖ కథనాలు వెలువరించడంతో విజయవాడకు చెందిన ఏపీ ఇంటెలిజెన్స్ అధికారులు ఈ రూ.100 కోట్ల నల్లధనంపై ఆరా తీసినట్లు తెలిసింది. అందులో భాగంగానే ఆ వెంచర్ దారులకు మద్దతుగా ఉన్న ఆ నేతలు వివరాలు కూడా సేకరించే పనిలో ఉన్నారని సమాచారం. ఈ వరుస కథనాలపై ఏపీ ఇంటెలిజెన్స్ ఆరా తీయడంతో , మేము సైతం చర్యలకు సంసిద్ధమన్నట్లుగా అవినీతి నిరోధక శాఖ, విజిలెన్స్, ఆదాయపు పన్ను, జీఎస్టి శాఖలకు చెందిన అధికారులు తమదైన రీతిలో సమాచారం సేకరిస్తున్నారనీ తెలిసింది. ఏది ఏమైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఏకైక కోరికైనా నల్లధనం వెలికితీత కల సాకారం.. కరువు జిల్లా అనంతలోనే పెద్ద మొత్తంలో బయటపడుతుండడంపై పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### కుల, ప్రజా, వామపక్ష పార్టీల నేతలు ఆధారాలతో ఆందోళనలకు సన్నద్ధం

రూ.100 కోట్ల నల్లధనం అంటూ "నేటి దినపత్రిక సూర్య" ప్రముఖంగా ప్రచురించిన కథనాలపై కుల ప్రజా, వామపక్ష పార్టీలకు చెందిన నాయకులు తమదైన రీతిలో ఆందోళనలకు సన్నద్ధమవుతున్నారని తెలుస్తోంది. అదే జరిగితే ఈ అక్రమాస్తులు కలిగిన ఎవరికైనా కటకటాలు తప్పవని, వారి వెనకున్న నేత ఎవరైనా ఆయన రాజకీయ భవిష్యత్తు కూడా అంధకారంలోకి పడే అవకాశం ఉందని స్పష్టంగా కనిపిస్తున్నది. ఏది ఏమైనా "నేటి దినపత్రిక సూర్య"లో ప్రచురితమైన కథనాలపై అద్భుతమైన స్పందన రావడం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే మా ఈ పోరాటం ఇంతటితో ఆగదని ఈ నల్లధనం వెంచర్లో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకునేంతవరకు "మేజర్ న్యూస్" కథనాలు ఆగవని స్పష్టంగా తెలియజేస్తున్నాం.

## ఎన్టీఆర్ భరోసా అవ్వ తాతలకు పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పశుపతి నాథ రెడ్డి



రాయదుర్గం, మేజర్ న్యూస్ : రాయదుర్గం పట్టణంలోని సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ఆశవర్కర్లు, పశుపతి నాథ రెడ్డి సమక్షంలో అవ్వతాతలకు ఇంటివద్దనే ఫింఛన్లు అందించడం జరిగింది. అనంతరం పశుపతి నాథ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకునే నాయకుడు మా చంద్రన్న అని, రాయదుర్గం అభివృద్ధికై నిరంతరం కృషి చేసే నాయకుడు మా శీనన్న, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఈరోజు ఫింఛన్లు పెంచుతూ నేరుగా లబ్ధిదారుల ఇంటి దగ్గరి లబ్ధిదారుల చేతికి మొత్తం అందించడం చాలా సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురుతర బాధ్యత చాలా గొప్పది...

### రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ పతికి రమేష్ నారాయణ...

### ఘనంగా ఎస్సార్ ట్యుటోరియల్స్ ప్రారంభోత్సవం...



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఎస్సార్ ట్యుటోరియల్స్ కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహితి అవార్డు గ్రహీత ,రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ పతికి రమేష్ నారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో గురువు బాధ్యత చాలా గొప్పదని దేవుడు తర్వాత సమాజంలో తల్లిదండ్రులకు ఎలాంటి ప్రాధాన్యత ఉంటుందో అలాంటి ప్రాధాన్యత గురువుకు దక్కడం పూర్వజన్మ సుకృతం అని, కరవు జిల్లా అయిన అనంత లో ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ సంస్థ అనేక విద్య, వైద్య, సామాజిక కార్యక్రమాలలో తమ వంతు పాత్రను పోషిస్తూ అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ అనేకమంది విద్యార్థిలకు వారి విద్యను మధ్యలో ఆగిపోకుండా తిరిగి చదువుకోవడానికి ఈ సంస్థ దోహదపడుతుందని అభినందించారు. వారు ఈ రోజున ప్రారంభించిన ఈ ట్యుటోరియల్ ద్వారా విద్యార్థినులు తమ చదువులో అత్యంత ప్రావీణ్యం పొంది మంచి విద్య అభ్యాసన గావించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలిపారు .ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు సుంకర రమేష్ దీప్ కిరణ్ రెడ్డి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కవి రచయిత ఉపాధ్యాయుడు గుంటి మురళీకృష్ణ, రిటైర్డ్ హెడ్మాస్టర్ రియాజుద్దీన్, అనంతపురం మాస పత్రిక సంపాదకుడు తోట నాగరాజ్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు కే దివ్య తేజ, స్వప్న భాయ్, జి నందిత, నాగ శివ, సాకేరాజా తదితరులు పాల్గొన్నారు.

## మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం

▸▸ మొదటి పేజీ తరువాయి



ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. సోమవారం అనంత పురం జిల్లా, ఉరవకొండ పట్టణంలోని పాతపేట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఇంతకుముందెన్నడు లేనివిధంగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి సామాజిక భద్రత పెన్షన్లను జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడు తూ వాడవాడలా సమాజ హితం కోరే నాయకులు, అధికార యంత్రాంగం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారన్నారు. ఇంతకుముందు 3,000 రూపాయలు ఉన్న పెన్షన్ ని 4,000 రూపాయలకు పెంచడం, మూడు నెలల బకాయిలు కలిపి మొత్తం 7,000 రూపాయల పెన్షన్ ఇవ్వడం జరుగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయినప్పటికి జరిగిన నష్టం కన్నా గత ఐదేళ్లలో జరిగిన నష్టం చాలా ఎక్కువన్నారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆర్థిక రంగం ఏ పరిస్థితుల్లో ఉందేనే అంచనా వేసే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మమ్మల్ని అందరినీ పిలిచి జూలై 1వ తేదీనే తమ ప్రభుత్వం చేపట్టే మొట్టమొదటి సంక్షేమ పథకం ఉదయం 6 గంటలకు పంపిణీ జరగాలంటే జూన్ 29వ తేదీనే పెన్షన్ల పంపిణీ కోసం రాష్ట్ర వ్యాప్తంగా చెల్లించాల్సిన 4,400 కోట్ల రూపాయలకుపైన మీరు ఏర్పాటు చేయాలని తెలియజేశారన్నారు. 29వ తేదీన ఉదయాన్నే బ్యాంకులకు వెళ్లాలని, మధ్యాహ్నానికి బ్యాంకుల నుంచి డబ్బులు విత్ డ్రా కావాలని, అక్కడి నుంచి 30వ తేదీన మండల, వార్డుల వారీగా డబ్బులు పంపిణీ చేయాలని, ఒకటో తేదీన ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేయాలని, 1వ తేదీ సాయంత్రంలోపు నూటికి నూరు శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జూన్ 29న బ్యాంకులకు జమ చేయడం, అదే రోజు డ్రా చేయడం, 30వ తేదీన వార్డులకు, సచివాలయాలకు పంపిణీ చేయడం, సోమవారం ఉదయం 6 గంటలకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. మా ప్రభుత్వం మాటలు ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని, ప్రజల మనసుల్లో చిరకాలం నిలిచేలా తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రభుత్వ యంత్రాంగంలో ప్రతి ఒక్కరు క్షేత్రస్థాయికి రావడం జరిగిందని, జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఇక్కడికి రావడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వాడవాడలా అధికార యంత్రాంగం మొత్తం తిరుగుతూ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఐఏఎస్ మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం 3బకాయిలతో ఇవ్వడం జరుగుతోందని, జిల్లాలో 2,89,508మంది లబ్ధిదారులకు 197.44కోట్ల రూపాయల పెన్షన్లను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో శ్రీకాకుళం, నెల్లూరు జిల్లాల తర్వాత మనదే ఎక్కువ పెన్షన్ ఇస్తున్న జిల్లా అన్నారు. బ్యాంకులో నుంచి నగదు విత్ డ్రా శనివారం రోజే చేయడం జరిగిందని, పెన్షన్ల పంపిణీ కోసం మండల, గ్రామస్థాయి అధికారులను నియమించి ప్రతి 50 ఇళ్లకు క్లస్టర్ గా మ్యాపింగ్ చేసి వార్డు, గ్రామసభలు నిర్వహించి పింఛన్ల పంపిణీ చేపడుతున్నామన్నారు. జిల్లాలో సజావుగా పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతోందని, ఈ రోజే వంద శాతం పెన్షన్ల పంపిణీకి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, తహసీల్దార్ దస్తగిరయ్య, ఎంపిడిఓ సుబ్బరాజు, సచివాలయ ఉద్యోగులు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వద్దు... ఆరోగ్యమే మహాభాగ్యం : ఆర్డిటి డైరెక్టర్ దుర్గేష్



కనేకల్లు, మేజర్ న్యూస్ : ఆరోగ్యమే మహాభాగ్యము అని బాగున్నప్పుడే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆర్డిటి హాస్పిటల్ డైరెక్టర్ దుర్గేష్ అన్నారు. సోమవారం నేషనల్ డాక్టర్స్ డే ను కనేకల్ గురుకుల పాఠశాల యందు ఇంచార్జ్ ప్రిన్సిపల్ రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనేకల్ ఆర్డిటి హాస్పిటల్ లో విధులు నిర్వహించే డాక్టర్స్ నీ పాఠశాలకు ఆహ్వానించి సన్మానించారు. ఆర్డిటి హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గేష్ పిల్లలను ఉద్దేశించి చక్కటి సందేశాన్ని అందించారు. పిల్లల ఆరోగ్య విషయాలపై అనేక విషయాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రాజేష్ మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మగట్ట లో 'స్టాప్ డయేరియా' కార్యక్రమం

గుమ్మగట్ట, మేజర్ న్యూస్ : గుమ్మగట్ట గ్రామం పిహెచ్‌సి నందు మరియు అంగన్వాడీ కేంద్రములో తల్లులకు అవగాహన సమావేశము నిర్వహించి స్టాప్ డైయేరియా కార్యక్రమంను వైద్యాధికారి డాక్టర్ రమేష్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ జులై 1వ తేది నుండీ ఆగస్టు 31 వరకు జరుగుతుందని, వైద్య సిబ్బంది 5 సంవత్సరం లోపు పిల్లలందరి ఇళ్లకు వెళ్లి ఓఆర్ఎస్ పాకెట్స్ పంపిణి చేయాలని, వీరేచనాలు అయ్యే పిల్లలకు జింక్ మాత్రలు ఇవ్వడము, మరియు తల్లులకు వీరేచనాలు లక్షణాలు, మరియు తీసువలసిన జాగ్రతలు గురించి వైద్య సిబ్బంది అవగాహన, కార్యక్రమం నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమలో అంగన్వాడీ, పంచాయత్ శానిటేషన్ సిబ్బంది మరియు రూరల్ వాటర్ సరఫరా సిబ్బంది సమన్వయంతో కలసి ఈ వీరేచనలు అరికట్టాలని కొనియాడారు. ఈ సమావేశంలో ఆయుష్ వైద్య అధికారి, డాక్టర్ రాధా కుమారి, సిహెచ్ఓ మురళీ ధర్, హెల్త్ సూపర్ వైజర్ అది బయమ్మ, ఐసిడిఎస్ - సూపర్ వైజర్ అంజినమ్మ, ఏఎన్ఎం సువర్ణమ్మ, ఆశ వర్కర్, అంగన్వాడీ సిబ్బంది, తల్లులు, బాలింతలు గర్భవతులు పాల్గొన్నారు.



# శేష జీవితం సంతోషంగా గడపండి

## జిల్లా ఎస్పీ గౌతమి సాలి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలో పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ చేతుల మీదుగా సన్మానం చేశారు. పదవీ విరమణ చేసిన పోలీసుల సేవలను గుర్తు చేసుకుంటూ 4 దశాబ్దాలకు పైగా పని చేయడంపై జిల్లా ఎస్పీ గౌతమిసాలి ప్రశంసించారు. జిల్లాలో డీఎస్పీ, ఆరుగురు ఎస్సైలతో కలిపి 13 మంది పోలీసుల పదవీ విరమణ... స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సన్మాన కార్యక్రమం జరిగింది. పోలీసుశాఖలో ఎలాంటి పనిష్మెంట్లు లేకుండా పని చేయడం గొప్ప విషయమని ఎస్పీ వెల్లడించారు. పదవీ విరమణ పొందాక వచ్చే పెన్షన్, తదితర ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఇన్నాళ్లు పోలీసుశాఖ, ప్రజలు, పిల్లల కోసం పని చేశారు. ఇకనుండీ మీకోసం జీవించాలని ... ఆరోగ్యం కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని ఎస్పీ ఆకాంక్షించారు.

**పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు, సిబ్బంది వివరాలు...**

డీఎస్పీ ఎం.ఆంథోనప్ప ...ఎస్సైలు రఫిక్ సాహెబ్, బలరామరావు, తిప్పయ్యనాయక్, వెంకట లక్ష్మమ్మ, చంద్రశేఖర్, సులోచన... ఏఎస్సైలు పద్మావతి, ఎర్రిస్వామి, దేవదాస్, మారెప్ప, ఎం.డి.దావూద్...హెడ్ కానిస్టేబుల్ అల్లీపీరా సాహెబ్, ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజ, ఎస్బీ సి.ఐ ఇందిర, ఆర్ ఐ లు రెడ్డెప్ప రెడ్డి, రాముడు, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, ఆర్ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్ మరియు పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల పండుగ...

## హర్షాతిరేకాలు వ్యక్తం చేసిన అవ్వ తాతలు...



- లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేసిన ప్రజా ప్రతినిధులు...
- పలుచోట్ల చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం...
- పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్న జనసేన టిడిపి బిజెపి నాయకులు
- మాట ఇచ్చాం.. పింఛన్ పెంచాం.. టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక పింఛన్ల కింద వృద్ధ, వితంతు, వికలాంగ, ఒంటరి, ట్రాన్స్ జెండర్స్ తదితర 28 విభాగాలకు చెందిన లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. జులై ఒకటో తేదీన సోమవారం అనంత జిల్లా వ్యాప్తంగా పింఛన్ల పండగ వాతావరణం కనిపించింది. ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్, మే, జూన్ మాసానికి సంబంధించి పెంచిన 1000 మూడు మాసాలకు 3000 జులై మాసం పింఛన్ 4000 మొత్తం 7వేల రూపాయల నగదును ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు



పంపిణీ చేశారు. మంత్రులు, శాసనసభ్యులు లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్ పంపిణీ చేయడంతో అవ్వ తాతలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. మిగిలిన వర్గాలకు చెందిన లబ్ధిదారులు పెంచిన పింఛన్ మొత్తం తమకెంతో ఉపయోగపడుతుందని సంబరపడ్డారు. పలు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## మాట ఇచ్చాం పింఛన్ పెంచాం...



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ పని చేసిన చరిత్రలో నిలిచే విధంగా ఉంటుంది. సామాజిక పింఛన్లను 35 రూపాయల నుంచి నాలుగు వేలకు పెంచిన ఘనత ఆయనకే సొంతం. లబ్ధిదారులకు సొంతంగా ముఖ్యమంత్రి పింఛన్ అందించడం చరిత్ర. గత వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచేందుకు ఐదేళ్లు సమయం తీసుకుంటే. ప్రజా పక్షపాతి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట మేరకు వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచేంద ుకు ఒక నెల రోజుల సమయం కూడా తీసుకోకుండా పెంచారు. అనంత పురం జిల్లాలో ప్రతి ఎమ్మెల్యేలు, మంత్రులు లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. పరదాలు లేని ప్రభుత్వం మాది. ఇచ్చిన మాట మేరకు మిగిలిన హామీలను అమలు చేస్తాం. ఆంధ్రప్రదేశ్ ను మరి ముఖ్యంగా అనంతపురం జిల్లాను అభివృద్ధి చేసి తీరుతామని టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ పునరుద్ఘాటించారు.

**వెంకటశివుడు యాదవ్,**
**టిడిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు**



## జనసేన ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం తపోవనం, నారాయణపురం పంచాయతీలో జనసేన ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం సచివాలయ సిబ్బందితో కలిసి జనసేన నగర కార్యదర్శులు వల్లం శెట్టి రమణ, లాల్ స్వామి, జనసేన నాయకులు అరటికాయల రామాంజనేయులు, లక్ష్మన్న పలువురు టీడీపీ నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటితో కలిసి పింఛన్లు పంపిణీ చేసిన జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ మొత్తాన్ని పెంచి మూడు మాసాల పెంచిన బకాయితో కలిపి రూ. 7000 అందించడం శుభ పరిణామమని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ తో కలిసి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేతో కలిసి స్వయంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి జయరాం రెడ్డి పింఛన్లను అందించారు.



# నమ్మకానికి చిరునామా చంద్రబాబు..

- ఇచ్చిన మాట ప్రకారం రూ.7వేలు ఇంటింటికీ ఇస్తున్నాం
- ప్రతి పింఛన్ దారుని ఇంటిలో పండుగ కనిపిస్తోంది
- పింఛన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యలు
- నగరంలో పలు కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ
- నగరంలో ప్రతి కాలనీలో పింఛన్ల సందడి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** చంద్రబాబు అంటే నమ్మకం అని.. ఆయన మాట ఇస్తే తప్పేది ఉండదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో పింఛన్ల పంపిణీ ఊరువాడ ఒక పండుగ వాతావరణంలో సాగింది. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాతూరు నుంచి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ తో కలసి ప్రారంభించారు. ముందుగా రాణీనగర్ లోని బ్రహ్మంగారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఎమ్మెల్యే జనసేన, బీజేపీ నాయకులతో కలిసి స్వయంగా లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి.. పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతి ఇంటి వద్ద అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ పెంచిన వెయ్యి రూపాయలతో పాటు గత మూడు నెలల బకాయికి తో కలిపి ఏడు వేల రూపాయలు అందించారు. దీంతో పింఛన్ దారుల్లో సంతోషం వ్యక్తమైంది. సున్నపు గేరు, మున్నా నగర్, గుల్జార్ పేట, రహమత్ నగర్, సాయి నగర్, నాయక్ నగర్, అరవింద్ నగర్, ఆజాద్ నగర్, రంగస్వామి నగర్, ఇందిరా నగర్, ఎర్రనేల కొట్టాలు అనంతపురం రూరల్ పంచాయతీ రామకృష్ణ కాలనీ, రాజీవ్ కాలనీ, నారాయణపురం పంచాయితీ, ఆర్యవైశ్య వృద్ధాశ్రమంలో పింఛన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. ఇవాళ రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఒక పండుగ వాతావరణం కనిపిస్తోందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛన్లను ఇవాల్టి నుంచి పంపిణీ చేస్తున్నట్టు ఆయన తెలిపారు. అసలు సామాజిక భద్రత పింఛన్ల వ్యవస్థ తీసుకొచ్చింది తెలుగుదేశం పార్టీనేనని.. 35 రూపాయల నుంచి నేడు నాలుగువేల రూపాయల వరకు పెంచిన ఘనత కూడా తెలుగుదేశం పార్టీదే అన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ప్రకారం నేడు 7000 అందిస్తున్నామని అన్నారు. గతంలో జగన్ రెడ్డి ప్రభుత్వం పింఛన్ 3,000 వరకు పెంచుతామని చెప్పి ఐదేళ్ల సమయాన్ని తీసుకున్నారని అన్నారు. చంద్రబాబు చెప్పిన మాట ప్రకారం తన మూడో సంతకాన్ని పింఛన్ల పెంపు మీద పెట్టారని దగ్గుబాటి అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా పింఛన్ అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## పాఠ్య పుస్తకాలు, బ్యాగులు పంపిణీ

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు 4వ తరగతి నుండి 8వ తరగతి వరకు విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, బుక్కులు, బెల్ట్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎంపీపీ కర్ణం పుష్పావతి ఎంఇఓ మల్లికార్జున, కొత్తకోట సర్పంచ్ తిమ్మరాజు, విడపనకల్ సర్పంచులు చంద్ర పాల్గొన్నారు.



## మండలంలో 6776 పింఛన్లు పంపిణీ

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండలంలో 6776మందికి పింఛన్లు మంజూరుకాగా మొదటిరోజు సోమవారం 6776మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన ఎంపీడీవో చంద్రశేఖర్ పేర్కొన్నారు. 6776మంది పింఛన్లు (88% )అందిచారు.



## భక్తితో నటరాజ స్వామికి నీరాజనం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : శ్రీ రుద్ర కళాక్షేత్రంలో విద్యార్థులు సోమవారం భక్తిశ్రద్ధలతో నటరాజ స్వామికి పూజలు నిర్వహించారు. నగరంలోని హౌసింగ్ బోర్డ్‌లోని శ్రీ రుద్ర కళాక్షేత్రం నాట్యాచార్యులు సరిత రవీంద్ర ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ముందుగా ఆదిదేవుడు గణపతి, కలిశా స్థాపన, నటరాజ్ స్వామి హెూమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సరిత రవీంద్ర మాట్లాడుతూ నోకియా క్యారీలు కృష్ణమూర్తి రాజు ఆశీస్సులతో శ్రీ రుద్ర కళాక్షేత్రం వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మొదటగా గణపతి హెూమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం మువ్వల పూజ, నిర్వహించడం జరిగిందన్నారు. శనివారం అనంత కన్వెన్షన్ హాల్లో వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

**- ఇళ్ల వద్దే రూ.7వేలు ఫించన్ సొమ్ము అందడంపై ఫించన్‌దారుల్లో ఆనందం**
**- రాచానుపల్లి పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణిలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎన్నికల ముందు ఫించన్‌దారులకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జూలై నెల రూ.4000, ఏప్రిల్, మే, జూన్ నెలల రూ.3వేలు మొత్తం రూ.7000 ఫించన్ సొమ్ము తొలిరోజే ఇళ్ల వద్దకే సచివాలయ ఉద్యోగుల ద్వారా పంపిణి చేసి ఇచ్చిన మాటనిలబెట్టుకున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కొనియాడారు. అనంతపురము రూరల్ మండలం రాచానుపల్లి పంచాయితీలో సోమవారం ఎన్టీఆర్ భరోసో ఫించన్ల పంపిణి కార్యక్రమాన్ని ఎంపీడీవో పుల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ హాజరయ్యారు. తొలుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం ఎన్నికల ముందు మూడు నెలల నుంచి రూ.4వేలు ఇవ్వడం దేశంలోనే ఏపీలో తప్ప ఎక్కడ జరగలేదన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికి ఫించన్లు పంపిణి చేస్తామని, ఏ ఒక్కరు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఫించన్‌దారులకు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పెంచిన పింఛన్ సొమ్ము రూ.7,000అందచేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుబ్రమణ్యం, రూరల్ మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్, మాజీ ఎంపీపీ మాధవి, టిడిపి రూరల్ మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ, టిడిపి మండల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రెస్‌కు సమాచారం లేదు :** అనంతపురము రూరల్ మండలం రాచానుపల్లి గ్రామ పంచాయతీలో సోమవారం ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణి ప్రభుత్వ అధికారిక కార్యక్రమం నిర్వహించారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయితే ఈ ఫించన్ల పంపిణి కార్యక్రమ సమాచారం రూరల్ మండల ప్రింట్ మీడియాకు అధికారిక సమాచారం ఇవ్వలేదు. కొందరి నాయకులు ద్వారా సమాచారం తెలుసుకుని ప్రింట్ మీడియా విలేకరులు కార్యక్రమానికి వెళ్లగా అక్కడ భారీగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఫించన్‌దారులు తరలివచ్చారు. కనీసం రిపోర్టర్లు కూర్చోవడానికి కూర్చీలు కూడా లేవు. కార్యక్రమ న్యూస్ కవరేజి ఫోటోలు తీసుకోవడానికి విలేకరులు జనాల మధ్య తొసుకుంటూ ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రజా ఆరోగ్య వేదిక ఆరోగ్య హక్కుల చట్టం ముసాయిదాను ప్రవేశపెట్టింది మరియు పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్న వారి ఉత్తమ సేవలకు గాను అనంతపురం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.మాణిక్యరావు , కార్డియాలజిస్ట్ డాక్టర్.సుభాష్ చంద్రబోస్‌లను సత్కరించింది. జిల్లా ప్రజా ఆరోగ్య వేదిక , జిల్లా సెక్రెటరీ పి. శ్రీనివాసరావు,అధ్యక్షుడు డాక్టర్ కొండయ్య అధ్యక్షతన ప్రభుత్వ వైద్య కళాశాలలో ఈ కార్యక్రమం జరిగింది.



# ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మండలం లో అన్ని గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పింఛ న్ పంపిణీ కార్యక్రమం ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు తోపాటు మొట్టమొదటగా నల్లమాడలో పుట్టపర్తి నియోజకవర్గ శాసనస భ్యురాలు పల్లె సింధూ రరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొని రూ.4000 తోపాటు బకాయితో కలిపి 7000 పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పుట్ట పర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఎన్నికల హామీలలో భాగం గా అవ్వ తాతలకు పెన్షన్ పెంచుతామని పెంచిన మొత్తంతో పాటు మూడు నెలలు బకాయిని అందించి అవ్వ తాతల నుంచి ఆనందాన్ని పొంద డానికి కృషి చేశార న్నారు. ఈ కార్యక్రమం లో మండల నల్లమాడ సర్పంచ్ భారతి, సామ కోటి, ఆదినారాయణ , కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూ షణం నాయుడు, దాదిరెడ్డిరాజశేఖర్ రెడ్డి, సి.రాజారెడ్డి, సలాంఖాన్, అబ్బాస్ ఖాన్, మైలే రామ చంద్ర, పాపా రాయు డు, మాజీ డీలర్ శంకర, ఎం. రవి కుమార్, డి. హను మంత రెడ్డి, పల్లపు



ప్రతాప్, మాజి డీలర్ శంకర, వై రమేష్ రెడ్డి, పఠాన్ బాబావలి, జై శ్రీనివాసులు, ఎం కేశవ, ఎస్ కేశవరెడ్డి, వి ఈశ్వరయ్య, సేవే నాయక్, పల్లపు శ్రీరాములు ప్రకాష్, నరసింహయ్య, మిట్ట మహేష్, అగ్గి రాముడు, నరసింహులు, అశ్వక్ ఖాన్, ఐ టిడిపి నాయకులు మహేష్, అన్ని గ్రామాల నాయకులు ఉన్నారు.

# పండుగలా ఫించన్ల పంపిణీ కార్యక్రమం





**- ఇచ్చిన మాట నిలబెట్టుకొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు**
**- ఎన్టీఆర్ భరోసా ఫించన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందికుంట**
**- ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్ర పటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం**

కదిరి, మేజర్‌న్యూస్ : ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలలో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల రూ.4 వేలు ఇస్తామని ప్రకటించడం జరిగిందని, తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీ మేరకు రూ. 4వేలు ఫించన్‌తో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు అనదంగా మరో రూ. 1000లు కలిపి మొత్తం ఒకటో తేదీనే ఒక్కో లబ్దిదారుకు రూ. 7వేలు ఫించన్ అందించడం జరిగిందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కదిరి పట్టణంలోని పలు వార్డులతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఫించన్లు పంపిణీ చేశారు. ముందుగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి ఆపై ఫించన్ల పంపిణీ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేరని ప్రచారం చేశారని, నేడు పింఛన్ల పంపిణీ చేసి వారందరికీ సమాధానం చెప్పారన్నారు. సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెట్టిందని ఎన్టీఆర్ అన్నారు. జగన్మోహన్‌రెడ్డి రూ. 3వేలు ఫించన్ ఇస్తామని చెప్పి 5ఏళ్ల పాటు పెంచుకొంటూ పోతూ పెంచాడని, కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో రూ. 1000 ఫించన్‌ను రూ. 2వేలు చేశారని, మళ్లీ చంద్రబాబు నాయుడు ఫించన్‌ను రూ. 4వేలు పెంచడం జరిగిందని,నేడు ఈ ఫించన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. తాము జగన్మోహన్‌రెడ్డి మాదిరిగా కాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు వృద్దులు, వితంతుల జీవితాలలో వెలుగులు నింపడం జరిగిందన్నారు. నేడు రూ. 4వేలు ఫించన్‌తో పాటు మరో రూ.3వేలు అదనంగా కలిపి రూ. 7వేలను ఒకటో తేదీని లబ్దిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, మహిళా నాయకురాలు పర్వీన్‌భాను, తాతా శ్రీనివాసులు, కె.ఎస్. బహావుద్దీన్, కౌన్సిలర్ రంగారెడ్డి, పలు వార్డుల కౌన్సిలర్లతో పాటు తెదేపా నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## పేదలకు అండగా ఎన్టీఆర్ భరోసా

**- ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ**

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : తెదేపా ప్రభుత్వం పేద ప్రజలకు ఎన్టీఆర్ భరోసాను ఇచ్చి అండగా నిలుస్తోందని హిందూపురం



ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి పేర్కొన్నారు. చిలుమత్తూరు మండలం దేమకేతేపల్లి లో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి చేతుల మీదుగా పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు మండల కేంద్రంలోని ప్రతి పల్లెలోనూ సోమవారం ఎన్టీఆర్,ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. పలువురు ఫించన్ లబ్ధిదారులకు పింఛన్ నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి మాట్లాడుతూ ఇకపై పేదలకు నెల నెలా 1న తేదిన పింఛన్లు పంపిణీ ఇంటివద్ద నే ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రంగారెడ్డి, అంజనప్ప, నందీశప్ప, గౌరీ శంకర్, నాగరాజ్ యాదవ్, లక్ష్మీనారాయణ యాదవ్, కొడికొండ బాలాజీ, క్రైన్ మల్లి, నాగరాజ్ స్వామి, చౌడప్ప, గంగాధర, మరియు జనసేన పార్టీ నాయకులు, చిన్న ప్రవీణ్, రమణ, శ్రీనివాసులు, జయ చంద్ర, మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జనసేన పార్టీ కార్యకర్తలు బిజెపి పార్టీ కార్యకర్తలు నాయకులు మరియు అభిమానులు మరియు మండల తహశీల్దార్లు, సచివాలయ ఉద్యోగులు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# అవ్వ, తాతలకు కొండంత భరోసా చంద్రబాబు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని అవ్వతాతలకు కొండంత భరోసా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని బిసి సంక్షేమ జౌళి చేనేత శాఖ మంత్రి సవితమ్మ అన్నారు. మండల పరిధిలోని పాలసముద్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి ఆమె విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె అవ్వతాతలకు ఇంటింటా రూ.7వేలు పెన్షన్‌ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు 5సంతకాలు చేయడం జరిగిందని, అందులో ఒకటిగా అవ్వతాలకు రూ.4వేలు పెన్షన్‌ను అందజేస్తానని తెలుపుతూ దానిని వెనువెంటనే అమలు చేస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుదేనన్నారు. అవసరాలలో ఉన్న వారిని ఆదుకోవాలన్న లక్ష్యంతో స్వర్గీయ ఎన్టీ రామరావు రూ.35ల పెన్షన్ పథకాన్ని ప్రారంభించగా దానిని చంద్రబాబునాయుడు రూ.75లుగా మారుస్తు అనంతరం రూ.1000లుగా, రూ.2వేలుగా, రూ.4వేలుగా పెంచి ఆదుకున్న ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ఆమె అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలోను వెనుకబడి వుండగా దానిని శరవేగంతో అభివృద్ధి పరచడానికి ముఖ్యమంత్రిగా ప్రజల ఆశీర్వాదంతో పగ్గాలు చేపట్టారని, సంపద సృష్టించి, పేద



ప్రజలకు పంచడమే లక్ష్యంగా పాలన సాగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దేవానరసింహప్ప, మండల కన్వీనర్ సోమశేఖర్, రాష్ట్ర వాల్మీకి కార్యవర్గ సభ్యులు బెల్లాల చెరువు చంద్ర, నియోజకవర్గ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ బాష, పాలసముద్రం మనోహన్, మండల ఉపాధ్యాక్షులు నరసింహమూర్తి, హరీశ్‌రెడ్డి, సర్పంచ్ గంగప్ప, శ్రీధర్, వేణుగోపాల్, బొబ్బిలి రామ్మోహన్, సోమశేఖర్‌తో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా

# డాక్టర్స్ డే వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ డే వేడుకలు ఆసుపత్రి వైద్యులు, హెడ్ నర్సులు, నర్సులు, కార్యాలయ సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మాధవి, డిప్యూటీ డి ఎం హెచ్ వో సాల్వియా సాల్మన్ ఆధ్వర్యంలో ఈ డాక్టర్స్ డే వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి అందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వైద్యులు కార్యాలయ సిబ్బంది ఒకరినొకరు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలుపుకొని, వాటి ప్రాధాన్యతను తెలుసుకున్నారు. అనంతరం సూపర్డెంట్ మాధవి తోపాటు పలువురు వైద్యులు మాట్లాడుతూ మనం చేస్తున్న ఈ వైద్య వృత్తి భగవంతుడు ఇచ్చిన సేవగా పరిగణించాలని, బిల్ అండ్ బెల్ అనేది మన వైద్య వృత్తిలో లేదని, రోగు యొక్క ఆరోగ్యమే మన లక్ష్యంగా అందరూ వైద్య వృత్తిని చేపట్టాలని తెలిపారు. వైద్య వృత్తిలో మరింత పరిజ్ఞానాన్ని పెంచుకున్నప్పుడే ప్రజల్లో మనకు మంచి గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఏ రోగికి ఎటువంటి వైద్య చికిత్స చేయాలో ఆ విషయాన్ని తెలుసుకుంటూ విద్యార్థిగా వైద్య వృత్తిలో కొనసాగాలని తెలిపారు. వైద్యో నారాయణో అని పెద్దలు అన్నారని, ఆ సూక్తిని అందరూ కూడా పాటించి అమలు చేసేలా చూడాలని వారు కోరారు. ప్రజలు మనల్ని భగవంతుని స్వరూపులుగా భావిస్తారని, వారి కష్టాన్ని మన గుర్తించి సరియైన ఆరోగ్యాన్ని ఇవ్వడమే డాక్టర్ల యొక్క ముఖ్య లక్ష్యము అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నజీర్, డాక్టర్ వెంకటేశులు, డాక్టర్ వివేకుల్లయప్ప, డాక్టర్ శైలజ, డాక్టర్ హరి శ్రీనివాస్, డాక్టర్ వంశీ, డాక్టర్ నితిన్ కుమార్, డాక్టర్ అనిల్, డాక్టర్ సురేష్, డాక్టర్ కిరణ్, డాక్టర్ బాలాజీ, డాక్టర్ చంద్రిక, డాక్టర్ నివేదిత, డాక్టర్ శర్వాణి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓబులంపల్లిలో

## ఘనంగా పింఛన్ల పంపిణీ పండుగ



**చెన్నే కొత్తపల్లి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లిముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాప్తాడు నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఏ పరిటాల సునితమ్మ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసాలి పించను పంపిని కార్యక్రమం ఓబులంపల్లిలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సామాజిక పెన్షన్ లబ్ది దారుల ఇళ్ళవద్దే ?7000 పెన్షన్ (నెలవారీ పెన్షన్ ?4000 ం ఏప్రిల్, మే,జూన్ నెలల బకాయి ?3000) అందిస్తామనే ఎన్నికల హామీ మేరకు పించను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కేసాని పెద్దన్న , కేసాని పెద్దన్న (సాయిరాం) కేశాని మల్లికార్జున, బోయ ఆది, కే సి ఆర్ ,బోయ ప్రతాప్ వాల్మీకి, కేసాని నాగేంద్ర, , ఏజ్జె సంకర్, గంగాద్రి , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డయేరియాపై అవగాహన ర్యాలీ



**- డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సేల్వియా సల్మాన్**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ప్రస్తుతం రాష్ట్రంలో డయేరియా అనే వ్యాధి ప్రబలడంతో, ప్రజలకు అవగాహన కొరకు డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సెల్వియా సాల్మన్ ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్లు వైద్య సిబ్బంది కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సెల్వియా సాల్మాన్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ జూలై ఒకటో తేదీ నుంచి ఆగస్టు నెల వరకు డయేరియాను ఆపండి అనే కార్యక్రమాన్ని కొనసాగించడం ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ మాధవి, ప్రాథమిక, అర్బన్ ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు పాల్గొన్నారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ పై అవగాహన సదస్సు



**- దంత వైద్యులు డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్ధారణ పరీక్షలపై ప్రభుత్వ ఆసుపత్రి దంత వైద్యులు డాక్టర్ వివేకులాయప్ప అవగాహన శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు భారత ప్రభుత్వ హయాంలో అన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఆరోగ్య కార్యకర్తలకు ఓరల్గా క్యాన్సర్ స్క్రీనింగ్ పై అవగాహన కల్పించడం జరుగుతోందని తెలిపారు. కావున ప్రజలందరూ ఆరోగ్య కార్యకర్తలు మీ ఇంటి దగ్గరకు వచ్చి క్యాన్సర్ బారిన పడకుండా వారు అవగాహన పెంచుతారని తెలిపారు. ఇప్పటికే క్యాన్సర్ ఉన్నవారు శీఘ్రంగా చికిత్స చేయించుకొని మీ ఆరోగ్యంతో పాటు మీ కుటుంబాన్ని కూడా కాపాడుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్లు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుకు

## ధన్యవాదాలు తెలియచేసిన పెన్షన్ దారులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం మల్లాపల్లి పంచాయతీలో పెన్షన్ల కార్యక్రమం జులై 01 సోమవారం ఉదయాన్నే ప్రారంభం చేశారు. పెన్షన్ దారులకు 7000 పెన్షన్ ఇంటి ఇంటికి వెళ్లి అందజేశారు. పెన్షన్లు పెంచి వెంటనే అమలు చేసి క్యూలో నిలబడి ఇబ్బందులు పడకుండా ఇంటివద్దనే పెన్షన్ ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని పెన్షన్ దారులు నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి దేవ నరసింహులు, మైనారిటీ ప్రధాన కార్యదర్శి కె ఫిరోజ్ బాషా, బూత్ కన్వీనర్ సి.రిజ్వాన్, దేవ కళాశేఖర్, నాగేంద్ర, శ్రీధర్, నర్సింహ, అశోక్, బాలాజీ, రఘు, నరసింహ, మహేష్ మరియు తధితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు కౌన్సిల్ సమావేశం

**-హాజరవుతున్న మంత్రి సత్యకుమార్‌యాదవ్**



**ధర్మవరం మేజర్ న్యూస్** ధర్మవరం మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కమిషనర్ రాంకుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు ఉంటుం దని, ఈ సమావేశానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ పా ల్గొంటుండటం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సమావేశానికి అధికారులందరూ తమ శాఖ పరిధికి సంబంధించి పూర్తి వివరాలతో హాజరు కావాలని కమిషనర్ తెలిపారు.

## బెల్టుషాపులో మద్యం అమ్ముతూ...

**పట్టుబడిన మహిళ... కేసు నమోదు**

**ధర్మవరం మేజర్ న్యూస్** పట్టణంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవపురంలో ఓ మహిళ బెల్టుమద్యం అమ్ముతూ పోలీసులకు పట్టుబడింది. ఈమెపై కేసు నమోదు చేశారు. పోలీసులుతెలిపిన వివరాల మేరకు... లక్ష్మీచెన్నకేశవపురంకు చెందిన లింగమ్మ అనే మహిళ అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో అక్కడ నిఘా ఉంచామన్నారు.సోమవారం ఇంటిలో ఉన్న అక్రమ మద్యాన్ని విక్రయిస్తుండగా పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నామన్నారు. అనంతరం ఇందులో సోదాలు చేయగా నాలుగు బాటిళ్లు దొరికినట్టు పోలీసులు తెలిపారు. దీంతో లింగమ్మపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

## ప్రైవేటు పాఠశాలల విద్యాదోపిడిని అరికట్టాలి – ఎఐఎస్ఎ



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఎఐఎస్ఎ జిల్లా అధ్యక్షులు రొద్దం శివకుమార్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు చేస్తున్న విద్యాదోపిడిని అరికట్టాలని, ప్రైవేటు పాఠశాలలు పాఠ్యపుస్తకాలు, దుస్తులు, షులు, ఐడి కార్డులు పేరుతో వేలకు వేల ఫీజుల దోపిడీ చేస్తున్నారన్నారు. వీటిని తక్షణమే అరికట్టాలని, ప్రభుత్వ పాఠశాలలలో చాలావరకు పాఠ్యపుస్తకాలు పెండింగ్లో ఉన్నాయి వాటిని తక్షణమే మూసివేసిన ప్రభుత్వ పాఠశాలలను వెంటనే తిరిగి ఓపెన్ చేయాలి. తక్షణం విద్యాధికారులు ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఎఐఎస్ఎ గా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహేష్, మండల అధ్యక్షులు అనిల్, ఆది, మనోజ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ



**రొద్దం, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం రెడ్డిపల్లి, దొడగట్ట, ఆర్ మరువపల్లి, గ్రామాలలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి రూ.7వేలు పెన్షన్ సొమ్మును లబ్ధిదారులకు అందజేసిన హిందూ పురం పార్లమెంట్ సభ్యులు బికె. పార్ధసారథి, జెసి అభిషేక్ కుమార్ పెరిగిన పింఛన్ రూ.4వేలు, మూడు నెలల బకాయిలు రూ.3వేలు మొత్తం రూ.7వేలు అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్న అవ్వాతాతలు, అక్క చెల్లెమ్మలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని మొదటి నెలలోనే నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి లబ్ధిదారులు పాలాభిషేకం చేసి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, ఈ చిన్నప్పయ్య, నరసింహులు, నరహరి, వేణుగోపాల్, తహశీల్దార్ ఎం లక్ష్మీనారాయణ, ఎంపీడీవో కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక శిక్షణ కార్యక్రమం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వ ర్యంలో నేడు విద్య వైజ్ఞానిక క్లాసులను జయప్రదం చేయండి సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనా రాయణ, సీనియర్ నాయకులు రమణ , మండల అధ్యక్షులు కుల్లాయప్ప మండల కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ ఈ క్లాసులు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ హాజ రవుతున్నారు. కావున ప్రజా సంఘాలు రంగా లలో పనిచేస్తున్న నాయకులు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతు న్నాము. ఈ కార్య క్రమంలో భవనిర్మాణ కార్మిక సంఘం నాయ కులు సూరి కేశవ, విజయ్ కుమార్, ప్రసాద్, శ్రీనివాసులు, లక్ష్మీపతి, భాస్కర్, రామాంజులు, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : అతిసారా సీజనల్ వ్యాధుల పట్ల నియంత్రణ పట్ల ప్రజలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మండలంలోని జగరాజుపల్లి గ్రామంలో డాక్టర్ మునీచంద్రిక, వెంకటగారిపల్లి సర్పంచ్ లక్ష్మి దేవమ్మ ,ఆద్వర్యంలో అతిసార నియంత్రణపై ప్రజలకు,పిల్లల తల్లితండ్రులకు అవగాహన కల్పించారు. 5 సంవత్సరాల లోపు పిల్లలలో అతిసార వ్యాధి లక్షణాలు, చికిత్స గురించి వివరించారు.ఓ ఆర్ ఎస్ ,జింక్ మాత్రల ప్రాముఖ్యత గురించి వివరించారు. అదేవిధంగా అతిసార నివారణ కార్యక్రమంలో భాగంగా చేతులశుభ్రత, పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రుత, సురక్షితమైన త్రాగునీరు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు. ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం, సాగించాలని, డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని, పోషక ఆహారం తీసుకొని ఆరోగ్య వంతమైన జీవనం గడపాలని కోరారు. ఈకార్యక్రమంలో సామజిక ఆరోగ్య కార్యకర్త నగేష్, సూపర్ వైజర్లు వెంకటరమణ, చంద్రకళ, ఎంఎల్‌హెచ్ పిలు అపర్ణ, లక్ష్మీ నారాయణమ్మ, ఆరోగ్య కార్యకర్తలు శివ,రాజశేఖర్, నాగ జ్యోతి, ఆశా వర్కర్లు జ్యోతి,లక్ష్మీదేవి 104 సిబ్బంది మోహన్ పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పలకలు పెన్నులు అందజేత

కదిరి,మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండ లంలోని బూరుగుపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పిల్లలకు సోమవారం కదిరి డిపో ఆర్టీసీ విశ్రాంత అసిస్టెంట్ మేనేజర్ హరి మోహన్ తన కుటుం బ సభ్యులతో కలిసి ప్రతి విద్యార్థికి పలక పెన్నులు, పెన్సిల్స్, జామెంట్రీ బాక్సులు, కలర్ పెన్సిల్స్ ను అందజేశారు. హరి మోహన్ పదవీ విర మణ చేసిన సందర్భం గా అతని భార్య బూరుగుపల్లి పాఠశాలలోని టీచర్ కృష్ణ వేణి కలసి ఈ కార్యక్రమం నిర్వహిం చారు. పేద విద్యార్థు లకు చదువులలోనూ వారిని ప్రోత్సహించ డంలోనూ తాము సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరి మోహన్ కుటుంబ సభ్యులు మురళీకృష్ణ, వర్ష, ప్రశాంత్,లక్ష్మీ సాయి, ఉపాధ్యా యులు ప్రభ, శ్రీనివా సులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌ను కలిసిన బిజెపి నాయకులు

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని బ్యాంక్ స్ట్రీట్ లో నూత న పింఛన్ పంపిణీ కార్యక్రమానికి నియో జకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్ర సాద్ ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా మండల బిజెపి మండల అధ్య క్షుడు రాజన్న, నాయ కులు జానకిరామ్, లచ్చప్ప,కలిసిఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు గజ మాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియ జేశారు.బిజెపి నాయ కులు మాట్లాడుతూ మొదటిసారి తనకల్లు మండలానికి ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా పింఛన్ పంపిణీకి విచ్చేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు శుభా కాంక్షలు తెలియజేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఇచ్చిన మాట కనుగుణంగా కట్టుబడి అవ్వ,తాత లకు 4000 రూపా యలు పింఛన్, మూడు నెలలు కలిపి సోమవారం 7000 రూపాయలు లబ్ధిదా రులకు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డిచే పింఛన్లు పంపిణీ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఎన్నికల ముందు ఇచ్చి న హామీ మేరకు ఎన్టీ ఆర్ భరోసా పింఛ న్లను ఏప్రిల్, మే, జూన్ నెలలకు 3000, అలాగే జులై నెలది 4000 మొత్తం 7000 రూపాయలు పింఛన్లను, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు పెంచి రాష్ట్రం లో పండుగ వాతా వరణం లో సోమవారం పంపిణీ చేశారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీ నందు, పింఛన్లు పంపిణీ చేయ దానికి ఎమ్మెల్యేతో పాటు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. మండ ల వ్యాప్తంగా ఉదయం 6 గంటలకే ఇంటి వద్ద కు వెళ్లి పింఛన్లు పంపి ణీ చేయడం జరుగు తుందన్నారు. ఈ సందర్భంగా నాయకు లు, కార్యకర్తలు, కేకు కోసి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలి పారు. వివిధ పింఛన్లకు చెందిన లబ్ధిదారులకు ఇచ్చిన హామీని నెరవేర్చుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అంద రూ రుణపడి ఉండా లని వారు కోరారు. అంతకు ముందు వారి కి నాయకులు, కార్యక ర్తలు, ఘనంగా స్వాగతం పలికారు. మండల వ్యాప్తంగా 7,856 గాను ఐదు కోట్ల 36 లక్షల 87 వేల రూపాయలు మంజూరైనట్లు వారు తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున ఇంటి వద్దకే పింఛన్లను అందిస్తున్న ప్రభుత్వం ఇంతవరకు ఎక్కడా చూడలేదని, వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వానికి ప్రజలు తోడ్పాటు నివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో, కన్వీన ర్ జయచంద్ర, మాజీ జడ్పి టిసి పిట్ట ఓబుల రెడ్డి, తాసిల్దార్, ఖాజా బీ, ఎంపీడీవో వరలక్ష్మి, సీఐ రాజేంద్రనాథ్ యాదవ్, నాయకులు, జయన్న, తుమ్మల మహబూబ్ బాషా, ఫీట్ల సుధాకర, బాబా, నిజాం వలి, శాను, భాస్కర్ రెడ్డి, శ్రీనివా సులు, చాంద్ భాషా, నాయకులు, కార్య కర్తలు, మహిళలు, అధికారులు ఉన్నారు.

# కదిరి మున్సిపాల్టీ అద్భుతాలు సృష్టించేలా అభివృద్ధిచేస్తాం

**- మున్సిపల్ ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఎమ్మెల్యేకందికుంట ప్రమాణ స్వీకారం**

**- ఎమ్మెల్యే కందికుంటకు ఘన స్వాగతం పలికిన నాయకులు, కౌన్సిలర్లు**

**- ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, మొక్కలు నాటిన ఎమ్మెల్యే కందికుంట**



కదిరి, మేజర్‌న్యూస్ : కదిరి మున్సిపాల్టీ అద్భుతాలు సృష్టించేలా అభివృద్ధి సాధించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ కౌన్సిల్ హాల్ నందు మున్సిపల్ ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేత మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ ప్రమాణస్వీకారం చేయించారు. మొదటగా ఎమ్మెల్యే కందికుంట మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రమాణస్వీకారం చేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు మున్సిపల్ కౌన్సిలర్లు, తెదేపా నాయకులు ఎమ్మెల్యేను గజ మాలలు వేసి, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ నాయకత్వం లేని వారిని ఎన్నుకొంటే ఇలాగే ఉంటుందని, వారు ప్రజల సమస్యలు పట్టించుకోరన్నారు. పార్టీ పరంగా, రాజకీయ పరంగా ఇబ్బందులు పడవచ్చు కాని కదిరి అభివృద్ధి విషయంలోతాము ముందుంటామని తెలిపారు. నియోజకవర్గంలో సమర్థవంతమైన నాయకత్వంతో వివిధ స్థాయిలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రస్తుత 16వ కౌన్సిల్ ఎక్స్ అఫిషియో సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశానని, తాను గతంలో కూడా ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కూడా మున్సిపాల్టీలోకి రాలేదని, ఎప్పుడూ కూడా మున్సిపల్ వ్యవహారాలలో తల దూర్చలేదన్నారు. ప్రస్తుతం కదిరి పట్టణం అభివృద్ధి చెందాలని ఏకైక లక్ష్యంతో పనిచేస్తామన్నారు. ప్రస్తుతం ఈ కౌన్సిల్‌లో చాలా మంది సీనియర్ కౌన్సిలర్లు ఉన్నారని, అలాగే వారికి ప్రజా సమస్యలు తెలుసని సమస్యలు అధ్యయనం చేసి తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. నాయకత్వం లేని సమాజం దిక్సూచి లేని నౌక లాంటిందని, కానీ మనం సమర్థవంతమైన నాయకత్వం ఉందని, మరో రెండు సంవత్సరాలకు పైగా సమయం ఉందని, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లతో పాటు అధికారులు కూడా అభివృద్ధిలో భాగస్వామ్యులని వారు కూడా చొరవ చూపాలన్నారు. అలాగే ప్రస్తుతం వర్షాకాలమని మున్సిపల్ కమిషనర్ ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, కదిరి పట్టణంలో ఎక్కడ కూడా అపరిశుభ్రత లేకుండా చర్యలు చేపట్టాలని, సమస్యలున్నాయని ఫోన్లు చేయకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మున్సిపల్ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమ నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పవన్‌కుమార్‌రెడ్డి, జనసేన ఇన్‌చార్జ్ భైరవప్రసాద్, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, నాయకులుక్రిష్ణ మోహన్‌నాయుడు, కౌన్సిలర్లు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆసరా పెన్షన్ పంపిణీ కార్యక్రమం

హిందూపురం మేజర్ న్యూస్:- కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన వెంటనే చేసిన మొదటి 4 సంతకాలలో భాగంగా అవ్వ, తాతలకు నెలకు రూ.4 వేలు ఫెంక్షన్ అదేవిధంగా ఎన్నికల సమయంలో గత మూడు నెలలకు గాను నెలకు రూ.1000 చొప్పున రూ.3000 మొత్తం రూ. 7000 రూపాయలు సోమవారం ఎన్టీఆర్ ఆసరా పెన్షన్ పన్షన్ పంపిణీ కార్యక్రమం లో 9 వ వార్డు లోని శ్రీకాంతపురం, లక్ష్మీపురం, నానేప్ప నగర్లో ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు వార్డు కౌన్సిలర్ దుర్గ మంజుల ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి వెళ్లి ఫెంక్షలు ఇవ్వడము జరిగింది.ఈ కార్యక్రమంలో వడ్డే ప్రసాద్, బీసీ సెల్ ప్రెసిడెంట్ దుర్గ నవీన్, మాజీ కౌన్సిలర్ లిం గప్ప, సునీల్ కుమా ర్, శివ గోవింద, దుర్గ



నాని, ఐ టీడీపీ శ్రీనివాస నాయుడు, దివాకర్,రాజా, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల కనుసన్నలలో పింఛన్లు పంపిణీ

**- పునరావృతం అవుతున్న జన్మభూమి కమిటీలు**

కదిరి (అమడగూరు), మేజర్ న్యూస్ : ప్రభుత్వాలు ఎన్ని మారినా సామాజిక పింఛన్లు పంపిణీలో సంబంధించిన అధి కారులు సామాజిక పింఛన్లు పంపిణీ చేసే వారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో వాలంటీర్ల ద్వారా పింఛన్లు పార్టీలకు అతీతంగా, నాయ కుల ప్రమేయం లేకుం డా పింఛన్లు పంపిణీ చేసేవారు. అయితే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన 20 రోజులకే తెలుగుదే శం పార్టీ నాయకుల కనుసన్న లలోనే పింఛన్లు పంపిణీ చేయ డంపై పలువురు విమర్శిస్తున్నారు. ఇలా ఒక రాజకీయ పార్టీ నాయకులు పింఛన్లు పంపిణీ చేయడం ప్రజా స్వామ్యానికి, రాజ్యాం గానికి తూట్లు పొడిచి నట్లే అని పలు రాజకీ య పార్టీ నాయకులు, మేధావులు బహిరంగ విమర్శిస్తున్నారు. ఇలా అధికార పార్టీ నాయకులు కనుసన్నలలో పింఛన్లు పంపిణీ చేయడం సమంజసం కాదని ఇప్పటికైనా ఆయా జిల్లా కలెక్టర్లు పింఛ న్లపై పార్టీల ప్రమేయం లేకుండా అధికారులే పంపిణీ చేయాలని పలువురు కోరుతు న్నారు.

# రాష్ట్రంలో సంక్షేమ పండుగలు ప్రారంభమయ్యాయి

## – సంపద సృష్టించి సంక్షేమ పథకాలు అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం – మంత్రి ఎస్ సవితమ్మ



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంపద సృష్టించైనా సంక్షేమ పథకాలు అందించడమే తమ ముఖ్య లక్ష్యంగా నేటి నుంచి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో రాష్ట్ర మంతట సంక్షేమ పండుగలు ప్రారంభం అయినట్లు ప్రజలు విశ్వసిస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత. జౌళి శాఖ మంత్రి ఎస్.సవితమ్మ పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గంలోని సోమందేపల్లి, గోరంట్ల, పరిగి, రొద్దం, పెనుకొండ మండలాలలోని పలు గ్రామాలలో విస్తృతంగా పర్యటించి లబ్ధిదారులకు ఇంటి వద్దనే పెన్షన్లను పంపిణీ చేశారు. తొలుత పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ తో కలిసి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమందేపల్లి స్నేహాలత నగర్ (కొట్టాల)లో మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఉదయం 6 గంటలకే చేరుకున్న మంత్రికి కాలనీ ప్రజలు, కూటమి నాయకులు అధికారులు, ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె పెన్షన్ దారులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం సచివాలయ సిబ్బందితో ఇంటింటా వెళ్లి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు తదితర లబ్ధిదారులకు జూలై నెల పెన్షన్ రూ.4000లతో కలిపి ఏప్రిల్, మే, జూన్ నెల పెన్షన్ పెంపు రూ. 3000లతో సహా మొత్తం 7000రూపాయలను అర్హులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని సామాజిక భద్రతపై మూడవ సంతకం చేశారన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా గత ప్రభుత్వం కంటే మెరుగుగా పెన్షన్లను పెంచి పేదలను తమ ప్రభుత్వం ఆదుకుంటున్నదని తెలిపారు. స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్.టి రామారావు సామాజిక పెన్షన్లు రూ.75లు పెంచారని గుర్తు చేశారు. ఈ పెన్షన్‌ను అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో రూ.200ల నుంచి రూ2,000లకు పెంచారని ప్రస్తుతం రూ. 4000 దాకా పెన్షన్లను పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అర్హులైన 2,70,96 మందికి సుమారు రూ.184 కోట్ల 70 లక్షలు పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. 100% ఇంటింటా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయుటకు జిల్లా ప్రభుత్వ యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలోని 544 సచివాలయ ఉద్యోగ సిబ్బంది ద్వారా పెన్షన్ల పంపిణీ జరుగుతున్నట్లు సబ్ కలెక్టర్ తెలిపారు. సోమందేపల్లి మండలం నకు సంబంధించి 6898 లబ్ధిదారులకు సుమారు రూ.4.72,58,000లు పెన్షన్ల పంపిణీ కాగా, సోమందేపల్లి 4వ వార్డు స్నేహలత నగర్ లో వున్న 455 మంది వివిధ కేటగిరి లోని లబ్ధిదారులకు రూ.31,39,000లు పెన్షన్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య, తహశీల్దార్ అంజనాదేవి, డిఎల్‌డిఓ సమత, ఎస్సై విజయ్ కుమార్, జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు కొల్ల కుంట అంజనప్ప, మాజీ జెడ్పిటిసి వెంకట రాముడు, మాజీ సింగల్ అధ్యక్షులు, డివి ఆంజనేయులు, నీరుగంటి చంద్ర, కన్వీనర్ సిద్ద లింగప్ప, రామకృష్ణ, శ్రీరాములు, వడ్డే సూరి, అనసూయమ్మ ,రత్నమ్మ లక్ష్మి, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్, క్రిష్టప్ప, బోర్ గోపాల్, అమరప్ప, బాబయ్య, ఆకుల రమణ, రమేష్, ఫక్రుద్దీన్, సతీష్, సిసి హరి, మహేంద్ర, ఉపేంద్ర, దండోరా సూరి, మద్దిలేటి, అశోక్, నరసింహామూర్తి, మురళి, బాబుల్ రెడ్డి, బిజెపి నాగప్ప, సోమశేఖర్, జనసేన, బిజెపి పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నర్సుల నిరసన

### – కర్ర పెత్తనంపై మండిపడిన నర్సులు
### – తమకు విధులు కేటాయించే బాధ్యత పూర్తిగా తమదే...
### – ఉన్నతాధికారుల జోక్యం తగదని మండిపడిన నర్సులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఓపక్క జిల్లా వ్యాప్తంగా వైద్యుల దినోత్సవం అత్యంత వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. కానీ అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నర్సులు నిరసనతో పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారింది. నర్సులకు సంబంధించి డ్యూటీ రోస్టర్ ను వేసినప్పటికీ మరో 10 రోజులు నైట్ షిఫ్ట్ విధులు నిర్వహించాలని నర్సులకు హుకుం జారీ చేయడంపై నర్సులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సోమవారం ఉదయం పెద్ద ఎత్తున ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆర్ఎంవో కార్యాలయం, నర్సింగ్ సూపరింటెండెంట్ కార్యాలయాల వద్ద నిరసనకు దిగారు. డ్యూటీ రోస్టర్ ను కేటాయించిన తమకు అదనంగా పది రోజులపాటు నైట్ షిఫ్ట్ వేయడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై వారు మండిపడ్డారు. తమపై ఆధిపత్యం చలాయించేందుకు వారికి ఎవరు అధికారం ఇచ్చారంటూ వారు తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. తమ రోస్టర్ తమ విధులు తమ డ్యూటీలో ఉన్నతాధికారుల జోక్యం ఏమిటంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తమను బానిసల కంటే హీనంగా చూస్తున్నారంటూ ఎవరి ఇష్టానుసారం వారు తమను వాడుకుంటున్నారని తమపై పెత్తనం చెలాయించే అధికారం వారికి ఎవరిచ్చారు అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే పద్ధతి కొనసాగితే విధులను పూర్తిగా బహిష్కరిస్తామంటూ వారు తమ నిరసనను వ్యక్తం చేశారు. డ్యూటీ రోస్టర్ లో వారి పెత్తనం ఏమిటని ప్రశ్నించారు. తమకు విధులు కేటాయించే అధికారం పూర్తిగా నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 1, గ్రేడ్ 2 ల బాధ్యత అని కానీ తమ రోస్టర్ డ్యూటీలో ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని తమపై పెత్తనం చాలా ఇస్తామంటే ఉపేక్షించేది లేదంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశానికి సంబంధించి జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి కూడా తాము సమస్యను తీసుకువెళ్తామన్నారు. ఇతర వ్యక్తుల పనులను సైతం తమను కేటాయించి తమపై బలవంతంగా పనులను రుద్దుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం తమకు సమాధానం చెప్పేవారు కూడా కరువయ్యారంటూ వారు మండిపడ్డారు.



## ప్రజల ఫిర్యాదులకు పరిష్కారం చూపండి

### – జిల్లా ఎస్పీ గౌతమిశాలి
### – 114 ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజలు అందజేసే ఫిర్యాదులను అలసత్వం లేకుండా చట్ట పరిధిలో పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ గౌతమిశాలి పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లా ఎస్పీ సోమవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్ ( ప్రజా సమస్యల పరిష్కార వేదిక ) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలమూలల నుండి వచ్చిన ప్రజల నుండి ఎస్పీ 114 ఫిర్యాదులు స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయభాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, ఎస్బి సి.ఐ ఇందిర, తదితరులు పాల్గొన్నారు.





## అవ్వమెచ్చిన రాజధాని..

### – నెల పింఛన్ రూ.7వేలు విరాళం
### – మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు అందజేత

ధర్మవరం మేజర్ న్యూస్ : నాకు చదువు సంధ్యలు పెద్దగా తెలియవు..మా ఇంటిలో పిల్లోళ్లు రాజదాని గురించి మాట్లాడుకుంటుంటే అమాయ కంగా వింటుండేదాన్ని అట్ల వినగా రాజధానిలోని రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందనేది తెలుసు కున్నాను. రాషా బినికి రాజదాని తలలాంటిదని మా పిల్లలు చెబితే విన్నాను. అలాంటి రాజదానిని లేకుండా చేయడం నాకెంతో బాద అనిపించింది. ఆ రాజధాని నిర్మాణంలో తాము బాగం కావాలని తలిచాను. అదృష్టవశాత్తు చంద్రబాబునాయుడు ఏకంగా రూ.4వేలు పెంచడమే కాకుండా గత మూడునెలలు కలిపి మొత్తంగా రూ.7 వేలు. ఇచ్చారు. ఆ మొత్తాన్ని చూస్తానే ఎందుకో నాకు రాజదాని గుర్తు వచ్చింది. అంతే నా చేతిలోకి పడిన డబ్బులను తనవంతు సాయంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతికి అందించానని శివానగర్కు చెందిన నారాయణమ్మ తెలిపింది. ఈ సందర్భంగా అటు మంత్రి,ఇటు పరిటాలశ్రీరామ్, చిలకం మధులతోపాటు ఎన్డీఏ శ్రేణులు సైతం అశ్చర్యపోయారు. నారాయణమ్మకు రాష్ట్ర రాజధాని అమరావతిపై మక్కువతో వాటి అభివృద్ధికి తనకువచ్చిన పింఛనన్ను –రాజదానికి విరాళంగా ఇవ్వడం తమకెంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు. నారాయణమ్మ ఎంత విరాళం ఇచ్చారన్నది ముఖ్యం కాదని ఆమె దాతృత్వానికి మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామనివారు పేర్కొన్నారు.ఆమె ఆశీర్వాదం త్వరలోనే రాజధానికి పునర్వైభవం కలుగుతుందని ఆశిద్దామన్నారు.

## పెన్నహోబిలం కేంద్రంగా

# అవినీతి జరగలేదని.. నిరూపించుకోగలవా?

-ఇలాంటి అక్రమాలకు చోటు లేదని తమరంటే సరిపోతుందా

-కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి వెంకటేశులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయము సాక్షిగా అవినీతి అక్రమాలు జరుగుతున్నట్లు భక్తాదులు ఎంతో కాలంగా పెద్ద ఎత్తున గగ్గోలు పెడుతున్నారని, సత్వర విచారణ జరిపి నిజా నిజాలు నిగ్గు తేల్చాలని ఉన్నత స్థాయి దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులను డిమాండ్ చేయడం తమ వంతు బాధ్యతగా తాము భావిస్తున్నట్లు, గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకోవడం లా తమ తీరు ఉందని, ఆలయంలో ఎలాంటి అవినీతి జరగలేదని తమరు అనుకుంటే సరిపోదని, ఎలాంటి దోపిడీ జరగలేదని తేల్చాల్సింది విచారణ అధికారులు అన్న విషయం తమరు తెలుసుకోకపోవడం విడ్డూరంగా ఉందని వెన్నహోబిలం ఆలయ అధికారిని సూటిగా ప్రశ్నిస్తున్నట్లు కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి వెంకటేషులు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి భక్తాదులు మొక్కుబడిగా సమర్పించే పలు రకాల విరాళాలు, ఆలయానికి ఆదాయాన్ని సమకూర్చే వనరులను ఆలయ అధికారి కొందరి సిబ్బందితో కలిసి అడ్డంగా దోచుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిన విషయాన్ని ఆయన వెల్లడించారు. ఆలయానికి ఎలాంటి అపవాదు, అపకీర్తి రాకూడదనే ఆలోచనతో విచారణకు డిమాండ్ చేశామని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దాతలు సైతం తమ అవినీతి నిర్వాహకాన్ని ఎన్నోసార్లు బహటంగా నిలదీసిన విషయం వాస్తవం కాదా, అవి ఆవాస్తవాలని చెప్పే ధైర్యం మీకు ఉందా అని సూటిగా అడుగుతున్నట్లు ఆయన తెలిపారు. దాతలు తమ సొంత నిధులు ఖర్చు పెట్టి ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేసి తమ దాతృత్వాన్ని చాటుకుంటే అలాంటి అభివృద్ధి తమరు చేసినట్లు పత్రికల ద్వారా డబ్బు కొట్టుకోవడం నీకు సిగ్గుగా లేదా అని విమర్శించారు. ఉరవకొండ రాస్తావద్ద స్వాగత తోరణం, ఆలయము ప్రవేశం నుంచి అనంతపురం ప్రధాన రహదారి వరకు బి.టి రోడ్డు నిర్మాణం, ఆలయ ఆవరణంలో ఇటీవల ఏర్పాటుచేసిన ఐమాక్స్ విద్యుత్ దీపాలు అనంత పురం కెనరా బ్యాంకు వారి సౌజన్యం టి చేసింది కాదా అని ప్రశ్నించారు. దాతల దాతృత్వాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతిస్తామని గుర్తు చేశారు. దాతలు చేసిన అభివృద్ధిని తాము చేసినట్లు పెద్ద ఎత్తున ప్రచారం చేసుకోవడం, ఆలయ అభివృద్ధినీ తమరే ఉద్ధరించినట్లు పత్రికల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని ఆక్రోశించారు. గత మూడేళ్ల కాలంగా ఆలయ నిధులు వెచ్చించి తమరు చేసిన అభివృద్ధి ఏదీ లేదని, కేవలం రూ లక్షలు వెచ్చించి నిర్మించిన బయో టాయిలెట్లు నిరుపయోగంగా ఉండడంతో భక్తులు సైతం ఆలయ ఆదాయాన్ని బూడిదలో పోసినట్లు విమర్శలు చేయడం మీకు వినిపించడం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అతి త్వరలో దేవాదాయ శాఖ అధికారులు సత్వర విచారణ జరిపేందుకు తమ వంతు కార్యాచరణ సిద్ధం చేసుకున్నామని , ఆలయంలో జరిగే అవినీతి తంతు అతి త్వరలో బహిర్గతం చేస్తామని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నట్లు కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి. వెంకటేశులు ఆలయ అధికారికి ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లను అందజేసిన నిమ్మల యువ శేఖర్

గోరంట్ల, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత, మరియు జౌళి శాఖా మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన మాట ప్రకారం జులై నెలలో 7000 అందజేస్తామని హామీ ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం 3000 రూపాయలు ఉన్న పెన్షన్ 4000 రూపాయలకు పెంచుతూ ఏప్రిల్ మే జూన్ నెలలకు సంబంధించి రూ.1000లు చొప్పున మొత్తం కలిపి లబ్ధిదారులకు 7000 రూపాయలు అందజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించడంపై మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల మండల మాజీ ఎంపీపీ విద్యాధరణి, నిమ్మల యువ శేఖర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం నిమ్మల యువ శేఖర్ మాట్లాడుతూ గతంలో 200 రూపాయలు ఉన్న పెన్షన్ను దానితోపాటు వేయి రూపాయలు నుండి 2000 రూపాయలకు పెంచిన ఘనత చంద్రబాబుకి దక్కిందని



అనంతరం మూడు వేల రూపాయలు ఉన్న పెన్షన్ను 4000 రూపాయలకు పెంచారని పెన్షన్ దారులకు ఇచ్చిన మాట ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిలబెట్టుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డీలర్ వృషభ దేవుడు, భరత్ కుమార్, చాంద్, రాజు, ముని కుమార్, సోము తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గోన్నారు.

### కాలువపల్లి, హనిమిరెడ్డిపల్లి పాఠశాలల్లో

## డయేరియాపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జూలై ఒకటవ తేదీ నుండి ఆగస్టు 31వ తేదీ వరకు రెండు నెలల పాటు జరిగే డయేరియా నివారణ పై అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం కాలువపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మరియు హనిమిరెడ్డి పల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు డయేరియా నివారణపై సోమవారం వైద్య సిబ్బంది అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మాట్లాడుతూ వర్షాలు ఎక్కువగా కురవడం వలన త్రాగు నీరు కాలుషతమైయే అవకాశం ఉన్నందున్న ఏ బిడ్డ డయేరియాతో మరణించరాదని ముందుస్తూ జాగ్రత్తగా స్కూల్లో విద్యార్థులకు, చిన్న పిల్లలకు, వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, నీరు కాచి చల్లార్చి త్రాగాలని, డయేరియా నుండి రక్షించు కోవడానికి, జింకు మాత్రలు, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకవాలని విద్యార్థులకు, చిన్నపిల్లలకు తెలియజేయడం జరిగింది అంతేకాక ఈగలు వాలిన ఆహారపదార్థాలు తినకూడదని పిల్లలకు చేతుల శుభ్రత గురించి 7పద్ధతుల గురించి అవగహన కల్పించారు. సీజనల్ వ్యాధుల అయిన మలేరియా, డెంగీ, వ్యాధులపై చిన్న పిల్లలకు అవగాహన కల్పించారు.



ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ, ప్రధానోపాధ్యాయులు కిష్టప్ప, శివప్రసాద్, పిహెచ్ఎన్ సరోజ, ఎంఎల్‌హెచ్‌పిఎస్ సుభాన్, ఎర్రమ్మ, హెల్త్ అసిస్టెంట్స్ రవీంద్ర, వీరశేఖర్, విజయ్ భాస్కర్, అజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'ఎన్టీఆర్ భరోసా పెన్షన్'లు పంపిణీ

### పెన్షన్ కోసం ఎదురు చూపులకు నిన్నటితో ముగింపు



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగలాపురం మరియు సోమలాపురం తదితర గ్రామంలో గత ప్రభుత్వంలో రూ.2000ల పెన్షన్‌ను రూ.3000లు చేసి సంవత్సరానికి రూ.250లు దశల వారీగా పెంచుకుంటూ వచ్చిన గత ప్రభుత్వం ఎన్నికల మిని మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకంలో భాగంలో ఒకటైన 4వేల రూపాయల పెన్షన్ అలాగే రూ.3వేలు కలిపి రూ.7వేలను ప్రతి అవ్వతాతలకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు, పెన్షన్ లబ్దిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. పండుగ వాతావరణంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. తెదేపా నాయకులు, సచివాలయ సిబ్బంది అవ్వ తాతలు ఇంటి వద్దకే వెళ్లి స్వయంగా పెన్షన్‌ను అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పెన్షన్లను పెంచడంపై అవ్వతాత, ఒంటరి మహిళలు, వికలాంగులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ చూసినా జై చంద్రబాబు నాయుడు జై కాల్వ శ్రీనివాసులు అంటూ అవ్వ తాతలు పింఛన్ దారులందరూ సంతోషంతో నినాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమలాపురం పంచాయతీ ఈడి, బిసి అనంతపురం సుబ్రహ్మణ్యం, డి హీరేహాల్ ఎంపీడీవో రఘునాథ్, బలరాం, రెవెన్యూ సిబ్బంది, మండల కన్వీనర్ యు హనుమంత రెడ్డి, చర్లపల్లి ఎంపీటీసీ మొండి మల్లికార్జున రెడ్డి, టిడిపి కార్యకర్తలు, అవ్వతాతలు, అక్క చెల్లెలు, పెన్షన్ దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డయేరియా నివారణపై అవగాహన సదస్సు

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండలం చీకలగుర్కి గ్రామంలో పాల్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆధ్వర్యంలో అతిసాం (డయేరియా)పై గ్రామంలోని ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విడపనకల్ ఎంపీపీ పుష్పావతి హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు ఆహారం కలుషితం వల్ల లేదా పరిసరాలు ఆపరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల డయేరియా లేదా ఇతర వ్యాధులు రావడం జరుగుతుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించి, కాచి చల్లార్చిన నీటిని తాగుతూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఇటువంటి రోగాలు దరిచేరువు అని తెలిపారు. ఈ సందర్భంగా అతిసార నివారణ కొరకు రూపొందించిన కరపత్రాలను విడుదల చేసి గర్భిణీలకు, బాలింతలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, అంగనవాడి సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## బెలుగుప్ప మండలంలో "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ల పంపిణీ

-గ్రామాలలో పెన్షన్ల పండగ... పాల్గొన్న టిడిపి నాయకులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పండుగలో భాగంగా బెలుగుప్ప మండలం వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. పెంచిన పెన్షన్లను గ్రామ సచివాలయ సిబ్బందితో పాటు మండల, గ్రామ టిడిపి నాయకులు పెంచిన సామాజిక భద్రత పెన్షన్లను లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి మూడు నెలలకు, నెలకు రూ.1000ల వంతున 3000రూపాయలు కొత్తగా పెంచిన పెన్షన్ రూ.4000లు కలిపి మొత్తంగా 7000రూపాయలను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ముందుగా ఎన్టీఆర్, చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు 7000రూపాయలు పెన్షన్ ఇచ్చి మాట నిలుపుకున్న ముఖ్యమంత్రిగా చంద్రబాబు నిలిచారని ఒక్కసారిగా అవ్వ తాతలకు 7000రూపాయల పెన్షన్ తీసుకోవడంతో సంతోషం వ్యక్త పరిచారనీ పెంచిన పెన్షన్లు ఇవ్వడంతో గ్రామాలలో పెన్షన్ పండగ వాతావరణం నెలకొందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, వెంకట్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కంచరాముడు, ధనంజయ, బాలాజీ, శివ, హేమంత్, లక్ష్మీబాయి, ప్రభాకర్ నాయక్, గోవింద నాయక్, ప్రసాద్ నాయక్, శివుడు నాయక్, చంద్ర నాయక్, శీన నాయక్, ప్రవీణ్ నాయక్ సచివాలయ సిబ్బంది టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో సాయి కృష్ణ నర్సింగ్ హెూం డాక్టర్ దంపతులకు సన్మానం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అనుకోకుండా ప్రమాదాలు సంభవించినప్పుడు, అకస్మాత్తుగా ఆరోగ్యం క్షీణిస్తే, తీవ్ర గుండెపోటు సమయాల్లోనూ, మహిళలు డెలివరీ, చిన్నారుల ఆరోగ్య విషయంలోనూ డాక్టర్లే దేవుళ్ళుగా మారతారని గుంతకల్లు లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. సోమవారం జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా గుంతకల్లు లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రముఖ వైద్య నిపుణులు సాయి క్రిష్ణ నర్సింగ్ హెూమ్ అధినేతలు డాక్టర్ జివిన్ వెంకటేష్, అనంతపురం టిడిపి పార్లమెంట్ డాక్టర్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు దంపతులను వారు సన్మానించారు. ఈ సందర్భంగా లైయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ సాయి కృష్ణ నర్సింగ్ హెూమ్ నందు డెలివరీ సమయంలో అమ్మాయి పుడితే అలాంటి కుటుంబానికి నగదు ను ఆర్థిక సాయంగా అందిస్తూ, తక్కువ ఫీజులతో నాణ్యమైన వైద్యం చేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల డాక్టర్ జివిన్ వెంకటేష్ మాట్లాడే తీరు ప్రశంసనీయమన్నారు. అలాంటి సహృదయంతో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ దంపతులను సత్కరించడం ఆనందదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నెలగొండ గ్రామంలో పండుగలా 'ఎన్టీఆర్ భరోసా పెన్షన్' కార్యక్రమం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఒక పండుగ వాతావరణం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా గుంతకల్లు మండలం నెలగొండ గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు వారి యొక్క చిత్రపటానికి పాలాభిషేకం చేసి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెలగొండ గ్రామం సీనియర్ తెలుగుదేశం నాయకులు కురువ జగన్నాథ్, రామచంద్ర, మిడుతూరు ఓబులేష్, వైస్ సర్పంచ్ గొల్ల గోవిందు, దేవర భరత్ కుమార్, వీరాంజనేయులు, కృష్ణమోహన్, వసంత్ కుమార్, రామకృష్ణ, దేవరసంజప్ప, వెంకటేష్, కాజా, గిరి, లోకేష్, వెంకటేష్, గొల్ల పాండు రామాంజనేయులు, ఎర్ర తిప్ప కుమార్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే గుంతకల్లు మండలం ధోనిముక్కల గ్రామంలో కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సర్పంచ్ శ్రీరాములు, తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రపు రామకృష్ణ, రమేష్, రాజు, బి రాము, బల్ల చంద్రప్ప, లక్ష్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు 93.55% పంపిణీ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీమ్ పంపిణీలో భాగంగా జూలై ఒకటవ తేదీ సోమవారం ఉదయం నుండి మండల వ్యాప్తంగా సచివాలయ సిబ్బంది పెన్షన్ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని మండలంలో 5857మంది పెన్షన్ లబ్ది దారులు ఉండగా 5480 మంది లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసి మండల వ్యాప్తంగా 93.55% పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీవో సుబ్బరాజు తెలిపారు.





## ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను పంపిణీ చేసిన గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** ఎన్నికల హామీలు భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జూలై నెలలో రూ.7000లు పెన్షన్ ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం గుంతకల్లు మండలం కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామిని దర్శించుకుని అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అవ్వ తాతలకు రూ.7,000లు పెన్షన్ను అందించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం అక్కడ ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి అవ్వ తాతలతో కలిసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు అవతాతలకు అండగా నిలబడి ఎవారి కష్టం స్వయంగా చూసి రూ.3000లుగా ఉన్న పెన్షన్లు రూ.4000లు నేరుగా పెంచి అదేవిధంగా మూడు నెలలు బకాయిలు రూ.3000లు కలిపి జూలై నెలలో రూ.7000ల పెన్షన్ అందించారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి తన చిత్తశుద్ధిని నిరూపించుకుంటారని కచ్చితంగా మళ్ళీ కూడా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యే విధంగా పరిపాలన సాగిస్తారని ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, గుంతకల్లు ఎమ్మార్వో శేషాని, కసాపురం విలేజ్ సెక్రటరీ రామలింగ, వీఆర్వో పవన్ స్వామి, సచివాలయ సిబ్బంది గుమ్మనూరు నారాయణస్వామి, రాష్ట్ర తెలుగు రైతు సెక్రెటరీ వైకుంఠం నిరంజన్, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, జనసేన నాయకులు వాసంగి మణికంఠ, లాయర్ కృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుమ్మనూరు వెంకటేష, కెసి హరి, బండారు ఆనంద్, గుమ్మనూరు భాస్కర్, గంతుల లక్ష్మన్న, హనుమన్న, దేవేంద్ర, బోయరామన్న, రామాంజనేయులు, రంజాన్, కసాపురం గ్రామం టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

### నాగసముద్రంలో

## 'స్టాప్ డయేరియా'



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** 'స్టాప్ డయేరియా' మొదటి రోజు లాంచింగ్ కార్యక్రమంలో భాగంగా నాగసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు వైద్య అధికారి ఆధ్వర్యంలో సర్పంచు గ్రామస్థాయి నాయకులు మరియు వివిధ ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని డయేరియా లక్షణాలు ఏవి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమం సోమవారం నుంచి రెండు నెలలు అనగా ఆగస్టు 30వ తేదీ వరకు ప్రతిరోజు గ్రామస్థాయిలో ఆశాలు, సచివాలయ సిబ్బంది పాల్గొంటారు. కసాపురం యందు ఆర్డీవో అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రము మరియు 13 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ల యందు ఈ కార్యక్రమం నిర్వహించి జింక్ కార్నర్ ఏర్పాటు చేయడమైనది.

## శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామికి మొక్కును చెల్లించుకున్న కసాపురం యువసేన దేవేంద్ర



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామికి మొక్కిన మొక్కును కసాపురం టిడిపి యువసేన దేవేంద్ర సోమవారం చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కసాపురం యువసేన దేవేంద్ర ఆధ్వర్యంలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గుమ్మనూరు జయరాం అఖండ మెజార్టీతో గెలవాలని స్వామివారి ఆశీస్సులు గుమ్మనూరు జయరాం పైన ఉండాలని స్వామి వారిని మొక్కుకున్నానని ఈరోజు 10001ఒక టెంకాయ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా మొక్కుతీర్చు కున్నానన్నారు. ఈ కార్యక్రమంలో దేవేంద్ర గంతుల లక్ష్మన్న, హనుమన్న, బోయరామన్న, రామాంజనేయులు, కసాపురం గ్రామం ప్రజలు, పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి లక్ష్యం

### పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే అమిలినేని



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర ప్రజల సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం అని కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలో జంబగుంపుల, బెస్తరపల్లి గ్రామాల్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనేక మంది వృద్ధాప్య, వికలాంగా వితంతువులందరికీ పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా చంద్రబాబు చెప్పిన మాట ప్రకారం పెంచిన పింఛన్ల సొమ్ము అందిస్తున్నామన్నారు. అత్యంత వెనుకబడిన కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ప్రజల అభివృద్ధి కోసం కీలకంగా మారిన 114 చెరువులకు నీళ్లు అందించి, నియోజకవర్గ ప్రజలు కలలుగన్న తాగునీరు, సాగునీరు అందించే మహెూత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతునన్నారు. అనేక గ్రామాలకు రహదారులు సరిగ్గా లేకుండా ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తాను స్వయంగా చూశానని వాటి అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీపై ఎంతోనమ్మకంతో ఓట్లు గెలిపించిన ప్రజల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సురేఖవాణి, డిప్యూటీ తహశీల్దార్ తిప్పేస్వామి, ఎంపీడీవో చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ మండల ముఖ్యప్రతినిధి ధర్మతేజ్, టిడిపి మండల కన్వీనర్ ధనంజయ, అధికారులు, ఆయా గ్రామాలలోని తెలుగుదేశంపార్టీ నాయకులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా ఎన్టీఆర్ పెన్షన్ భరోసా

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండల కేంద్రంలోని అన్ని గ్రామాల నందు స్పెషల్ ఆఫీసర్ పశు సమర్ధక శాఖ జెడి సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో కొండయ్య, పంచాయతి సెక్రటరీ భాష, ఏవో భాస్కర్ లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పలు కాలనీలకు వెళ్లి పర్యవేక్షించారు. లబ్దిదారులతో కొద్దిసేపు చర్చించారు. అనంతరం పింఛన్ పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా 92% పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగిందని స్పెషల్ ఆఫీసర్ తెలియజేశారు. మిగతా అందాల్సిన వారికి రేపు సచివాలయం సిబ్బంది ద్వారా అందించడం జరుగుతుందని మీడియా ముఖంగా తెలియజేశారు.



### బోరంపల్లిలో ఒక్క కుటుంబానికే

# రూ.43వేలు పెన్షన్ పంపిణీ

**ఇక మీదట ప్రతి నెల ఆ కుటుంబానికి రూ.40వేలు అందుకోనున్న పెన్షన్**

**చంద్రబాబు మాకు పెద్ద కుమారుడు అంటూ కన్నీటి పర్యంతమైన వికలాంగుల కుటుంబం**





**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ఎక్కడ లేని విధంగా బోరంపల్లి గ్రామంలో బులిగొండ్ల ఎర్రిస్వామికి ముగ్గురు కూతుర్లు. వికలాంగులు అనంతలక్ష్మి, నిర్మలమ్మ, అంజలి, ఎర్రిస్వామికి ముగ్గురికి కలిపి ప్రతి నెల రూ.40వేల పెన్షన్ అందు కోనున్నారు. మా ఊపిరి ఉన్నంత వరకు చంద్రబాబు కు రుణపడి ఉంటామని చేతులెత్తి నమస్కారం చేశారు. ఈ కార్యక్రమంలో బోరంపల్లి టిడిపి నాయకులు చాకలి వెంకటేష్, శర్మస్, మారెప్ప, మల్లికార్జున, రామాంజినేయులు జయరాములు మ ల్లికార్జున, రంగారెడ్డి, ఎర్రిస్వామి, మల్లయ్య మీ సేవ బాబు, తదితరులు పాల్గోన్నారు.

# పండుగగా పింఛన్లు పంపిణీ



**గుత్తి, మేజర్ న్యూస్ :** మునిసిపాలిటీ గ్రామీణ ప్రాంతాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో సోమవారం పండగుగా కొనసాగింది. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మెరకు అయన సోదరుడు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ, టీడీపీ జిల్లా అద్యక్షుడు వెంకట శివుడు యాధవ్, రవితేజ, నారాయణ స్వామి, ఎంకె చౌదరి, ప్రతాప్ 22వ వార్డు శ్రీనివాసులు, గోవిందు, 1వ వార్డు చేట్నేపల్లిలో రాజేంద్రప్రసాద్ గౌడ్, వాల్మీకి రమేష్, మాజీ యంపిటిసి కుమార్, గద్దల రమణ పట్టణంతో పాటు మండలలోని 25గ్రామ పంచాయతీలలో ఉదయం ఆరు గంటలకు సచివాలయ సిబ్బంది తో అయా ప్రజాప్రతినిధులు ఇంటింటికి వెళ్లి ఫించన్లు పంపిణీ చేశారు. పెంచిన పింఛన్ తో పాటు పాత పింఛన్ కలిపి రూ. 4000లు పంపిణీ చేయడంతో పింఛన్ దారులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల బాగంగాపింఛన్ పెంపుపై ఇచ్చిన మాటను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేశారన్నారు. రాష్ట్రంలో అర్థిక లోటు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనుడు చంద్రబాబు అన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి తో పాటు పెదల అభ్యున్నతకు తోడ్పాటును ఇస్తుందన్నారు. గత వైకాపా ప్రభుత్వం సచివాలయ వాలెంటర్లు ఉన్న పింఛన్ పంపిణి సరైన సమయంలో అందలేదని సచివాలయ సిబ్బందితో కేవలం ఒకే రోజు పింఛన్లు పంపిణీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. పింఛన్లు కార్యక్రమంలో రవితేజ, రవి, నారాయణ స్వామితో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదేళ్ల లోపు పిల్లలకు డయేరియా సోకకుండా జాగ్రత్తలు పాటించాలి - డాక్టర్ మనోజ్ఞ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఐదేళ్ల లోపు పిల్లలకు డయేరియా సోకకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, అతిసార ప్రబలకుండా అరికట్టేందుకు ప్రభుత్వం రెండు నెలల పాటు స్టాఫ్ డయేరియా కార్యక్రమాన్ని చేపట్టినట్లు డాక్టర్ మనోజ్ఞ తెలిపారు. సోమవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అతిసార నివారణ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను డాక్టర్ మనోజ్ఞ వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ అతిసార వ్యాధికి కారణమైన కలుషిత నీరు, ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. భోజనానికి ముందు, మల విసర్జన తరువాత రెండు చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని సూచించారు. మరుగుదొడ్ల వినియోగం వలన నేల, నీరు, ఆహారం కలుషితం కాకుండా నివారించవచ్చునని తెలిపారు. అతిసార బారిన పడిన పిల్లలకు ఓఆర్ఎస్ ద్రావణం, జింక్ మాత్రల ద్వారా చికిత్స అందించాలని, ఐదేళ్ల లోపు పిల్లలున్న ప్రతి ఇంటికి ఓ ఆర్ ఎస్, జింక్ మాత్రలు అందజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడి ఆనంద్, హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, స్టాఫ్ నర్స్ జీనతున్నిసా, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడప ముందుకే పెన్షన్ పంపిణీ...

**మాట ఇచ్చి నిలబెట్టుకున్న కూటమి : బిజెపి మాజీ మండల అధ్యక్షులు తిప్పేస్వామి**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు ఎన్డీఏ కూటమి ఇచ్చిన వాగ్దానం మేరకు ఒకటవ తారీకు ఉదయాన్నే గడప ముందుకే పెన్షన్ పంపిణీ చేశారని బిజెపి మాజీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు తిప్పేస్వామి తెలిపారు. సచివాలయ సిబ్బంది, కూటమి సభ్యులు కనేకల్ మండల పరిధిలోని ఆదిగానపల్లి గ్రామంలో బిజెపి, తెలుగుదేశం, జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి మాజీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు తిప్పేస్వామి మాట్లాడుతూ కూటమి ఇచ్చిన మాట ప్రకారం ఒకటో తారీకు ఉదయాన్నే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడమే కాకుండా ఏప్రిల్ మే జూన్ పెన్షన్ 3000 తో కలిపి పెంచిన వెయ్యి రూపాయలు 1000 రూపాయలతో కలిపి మొత్తం 7000 రూపాయలను లబ్ధిదారులకు పంపిణీ చేసి కూటమి మాట నిలబెట్టుకుంది కూటమి ప్రభుత్వములో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో పరిగెడుతుందన్నారు. ఈ ఐదేళ్ల పాలనలో ప్రజలు నానా కష్టాలు పడుతూ కాలము నెట్టుకొచ్చి 2024 కోసం వేచి చూసి కూటమి సభ్యులకు పీఠము కట్టబెట్టారు. అన్నారు. కూటమి పై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రుద్రముని, టిడిపి సీనియర్ నాయకులు రామన్న, జీ పెద్ద వసికెరప్ప, వై తిప్పే స్వామి, బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు కురుబ తిప్పేస్వామి, బీజేవైఎం మండల అధ్యక్షుడు తిప్పారెడ్డి, కట్ర హనుమంతు, కే రాజు, కే రేవన్న తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**జూలై 8, 9, 10వ తేదీలలో కాకినాడ కేంద్రంగా రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణా తరగతులు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కాకినాడ కేంద్రంగా అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో జరిగే విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సమాఖ్య జిల్లా కార్యవర్గ సభ్యులు చందు, మండల అధ్యక్షులు హారున్ రషీద్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో సోమవారం ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు సంబంధిత కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు రాజకీయాల పైన ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థి దశలోనే నేర్చుకోవాలని తెలిపారు. కేవలం చదివే కాకుండా ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా వ్యవస్థలో జరిగే అవినీతిని వెలికి తీయడానికి విద్యార్థులు తమ వంతు పాత్ర పోషించాల్సి ఉందని గుర్తు చేశారు. అవినీతి అక్రమాలపై పోరాటాలు చేయడానికి శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని గుర్తు చేశారు. జాతీయ, రాష్ట్రస్థాయి విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులు, ఆర్థిక సామాజిక రాజకీయ పరిస్థితులపై విద్యార్థుల్లో చైతన్యం నింపడానికి శిక్షణా తరగతులు ఎంతో ఉపయోగంగా ఉంటాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే నీట్ పరీక్షలు రద్దు చేయాలని విద్యార్థి నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని, డిగ్రీ ఆన్లైన్ ప్రవేశాల విధానాన్ని రద్దు చేయాలని కోరారు. పీజీ విద్యార్థులకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షలు రద్దు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న 5045 పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన, మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న కాలవ భరత్



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాల్లో సామాజిక భద్రతా పింఛన్లను అన్ని వర్గాలవారికి ప్రవేశపెట్టిందే తెలుగుదేశం పార్టీ అని రాయదుర్గ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు తనయుడు కాల్వ భరత్ అన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వృద్ధులు, వికలాంగులు వితంతువులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా కాల్వ భరత్ మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రంలో ఒక పండగ వాతావరణం ఉందని ఎన్టీఆర్ హయాంలో నెలకు రూ. 35చొప్పున పింఛన్ అందించడం ప్రారంభించారని, అది క్రమంగా పెంచుకుంటూ నేడు నాలుగు వేల రూపాయలకు తీసుకెళ్లిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసే సత్తా ఒక చంద్రబాబు గారికే ఉందని అన్నారు. గతంలో రూ. 35 ఉన్న పెన్షన్ ను చంద్రబాబు రూ. 75కు పెంచారన్నారు. వైఎస్ 2004 ఎన్నికల ప్రచారంలో 2వందల రూపాయలు పింఛన్ ఇస్తామని చెప్పి 25రూపాయలు మాత్రమే పెంచారన్నారు. 2014లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే పెన్షన్లను రూ. 1,000కి పెంచారన్నారు. ఆ తర్వాత రూ. 1,000ల నుంచి రూ. 2వేలు చేసింది కూడా చంద్రబాబేనన్నారు. ఐదేళ్లలో 10రెట్లు పెంచి ఒక రికార్డు సృష్టించారన్నారు. వృద్ధులు, వికలాంగులకు మాత్రమే కాకుండా మత్స్యకారులకు, డప్పు కళాకారులకు, చేనేతలకు కూడా పింఛన్లు ఇచ్చింది తెలుగుదేశం పార్టీ అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన 2014 నాటికి 39,27,521 పెన్షన్లు ఉండగా 2019 మార్చి నాటికి 54.25 లక్షలకు పెంచామన్నారు. గతంలో జగన్ 3వేల రూపాయల పింఛన్ ఇస్తామని చెప్పి, ప్రతి ఏడాది 250రూపాయలు మాత్రమే పెంచారన్నారు. తాము ఎన్నికల ముందు చెప్పినట్టు.. ఇప్పుడు నాలుగు వేల రూపాయలు పింఛన్ అందిస్తున్నామన్నారు. ఏప్రిల్ నుంచే ఈ పెంపును వర్తింప జేస్తూ జులై నెలలో ప్రతి పింఛన్ దారునికి 7వేల రూపాయలు ఇస్తున్నట్టు కాలువ భరత్, తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ సన్ అన్న, మండల కన్వీనర్ గిరి మల్లప్ప, గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపిటిసి, టిడిపి నాయకులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దశాబ్దాల కాలంగా మన యావత్ భారతావనిలో వైద్యులను దైవ సమానులుగా భావిస్తారని, అందుకే వారిని నమ్మి తమ శరీరాన్ని పరీక్షించేందుకు నిరభ్యంతరంగా అంగీకరిస్తారని, ఈ స్థాయిలో నమ్మకం, విశ్వాసం పొందడం అనేది మరే ఇతర వృత్తిలోనూ ఉండదని డాక్టర్ల పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని ఏపీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ ఎస్. ఎండి. షఫీ వ్యక్తం చేశారు. మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ చందన, రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ కు మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాలతో పూలమాలలు వేసి సత్కరించారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా వైద్య ఆరోగ్య సిబ్బంది తమ వంతు సహకారం అందజేస్తామని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ సూపర్వైజర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు లారీలు ఢీ

## – ఇళ్లల్లోకి దూసు కెళ్లిన ఒక లారీ.. డ్రైవర్ మృతి



తనకల్లు, మేజర్ న్యూస్ :అందరూ గాఢ నిద్రలో ఉన్న సమయం సోమవారం తెల్ల వారుజామున 4 గంట ల సమయంలో ఒక్క సారిగా పెద్ద శబ్దం తో పరాకుమాండ్ల పల్లి గ్రామం ఉలిక్కిపడింది. మండల కేంద్రంలోని పరాకు వాండ్లపల్లి వద్ద తెల్లవారుజామున నాలుగు గంటల సమ యంలో రెండు లారీలు ఢీకొని ఒక లారీ రోడ్డు పక్కన ఉన్న ఇంటి లోనికి దూసుకు పోయిన సంఘటన చోటు చేసుకుంది. వివ రాల్లో కెలితే.. ఏపీ 16 టిడి 9997 నంబర్ గల లారీ సిమెంట్ లోడుతో కదిరి వైపు నుండి వస్తుండగా, మదనపల్లి వైపు నుండి ఏపీ 39 యు ఎల్ 2409 నంబర్ గల లారీ పరాకు వాండ్లపల్లి వద్ద ఢీకొన్నాయి. సిమెంట్ లారీ అదుపు తప్పి ఇళ్లల్లోకి దూసు కెళ్లింది. ఆ ఇంటిలో ఉన్న ద్విచక్ర వాహనం ఆటో తో పాటు వారు జీవనం సాగిస్తున్న చిల్లర దుకాణం మొత్తం ధ్వంసం కావ డంతో పాటు విద్యుత్ స్తంభాన్ని సైతం ఢీకొ నగా, మరొక ఇంట్లో కి కూడా దూసుకెళ్లింది. తీవ్ర గాయాల పాలైన డ్రైవర్ సొహేల్ ను సంఘటనా స్థలానికి ఎస్ఐ ధరణి బాబు చేరుకొని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం అనంత పురానికి తరలించగా చికిత్స పొందుతూ డ్రైవర్ మహమ్మద్ సోహెల్ మృతి చెందాడు. మరో లారీ డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి.

**తప్పిన పెను ప్రమాదం....** పరాకు వాండ్లపల్లి లో లారీ దూసుకువెళ్లిన ఇంటిలో ఐదు మంది జీవనం సాగించేవారు. వారిలో నలుగురు వారి బంధువుల ఇంటికి తిరుపతికి వెళ్లారు. ప్రమా దం జరిగినప్పుడు భార్య మాత్రమే ఇంట్లో ఉంది. అందరూ ఇంట్లో ఉంటే బయటి రూములో నిద్రించేవారని, అంద రూ ఉంటే పరిస్థితి వేరేలా ఉండేదని గ్రామస్తులు తెలిపారు. ఇల్లు ధ్వంసమై జీవనోపాధి కోల్పో యిన కుటుంబాన్ని ఆదుకోవాలని సంఘ టన స్థలాన్ని పరిశీ లించ దానికి వచ్చిన ఎస్సై ధరణి బాబుకు, తాహసిల్దార్ శోభా సువర్ణమ్మకు గ్రామస్తులు విన్నవించారు.

# యువకుడు బలవన్మరణం..



బుక్కపట్నం మేజర్ న్యూస్ : డిగ్రీ వరకు చదువుకున్న చిరు ఉద్యోగం కూడా రాకపోవడం వ్యవసాయం చేస్తే అందులోనూ నష్టాలు రావడంతో మనస్థాపానికి గురైన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం పరిధిలో నీ తరుగువాండ్లపల్లిలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి కుమారుడు జయప్రకాశ్ రెడ్డి డిగ్రీ వరకు చదువుకున్నాడు. చిరుద్యోగం కూడా రాకపోవడంతో చేసేదిలేక తండ్రికి చేదోడు వాదోడుగా వ్యవసాయం చేస్తున్నాడు. సాగు చేసిన పంటలు చేతికి నష్టాలు రావడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఎవరూ లేని సమయం చూసి సొంత వ్యవసాయ పొలంలో చెట్టుకు ఉరేసుకుని బలవన్మరణం చెందాడు. గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసేమని బుక్కపట్నం ఎస్ఐ సురేష్ బాబు తెలియజేశారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



నల్లమాడ, మేజర్ న్యూస్ : పుట్టపర్తికి చెందిన శ్రీ సత్య సాయి బాబా భక్తుడు సాయి వారి అమ్మ జన్మదినం సంద ర్భంగా సోమవారం మండలంలోని రాగాన్ పల్లి లోని మండల పరిషత్ ప్రాథమి కోన్నత పాఠశాల విద్యార్థులకు నోటి పుస్తకాలు అట్టలు, పెన్నులు, పెన్సిల్లు ఇతర ఉపకరణాలను పంపిణీ చేశారు. తన అమ్మ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు తన వంతు సాయం అందించాలన్న లక్ష్యంతో విద్యార్థులకు ఉపకరణాలను పంపిణీ చేసినట్లు సత్య సాయి బాబా భక్తుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయులు చిట్టిబాయి, ఉషారాణి, సాజిదా అలీ ఖాన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ – చిత్రపటాలకు పాలాభిషేకం

తాడి పత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి మండల పరిధిలోని పులి పొద్దుటూరు గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమం ఏర్పాటు చేశారు. పెన్షన్ లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డికి పోలిమేర మురళీమోహన్ రెడ్డి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పొలిమేర మురళీమోహన్ రెడ్డి అధికారులతో కలిసి ప్రభుత్వం పెంచిన విధంగా లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# సకాలంలో ఫిర్యాదులు పరిష్కరించాలి – డిఆర్ఓ

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల వేదిక ద్వారా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి 114 అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏవో వసుంధర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి సమస్య పరిష్కరించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. సుపరిపాలన అందించాలని సమర్థత, అవినీతిరహిత వ్యవస్థ లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. మండల, మున్సిపాలిటీ, డివిజన్ స్థాయిలో వచ్చే అర్జీలను సంబంధిత కార్యాలయాల్లోని అధికారులు సమస్యలను పరిష్కరించాలన్నారు. అర్జీలను స్వీకరించే సమయంలో ఆధార్, ఫోన్ నెంబరు ఇవ్వాలని ప్రజలకు తెలపాలని ప్రతి దరఖాస్తును ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. వర్షాకాలంలో ఎక్కడ కూడా త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో, పంచాయతీలలో నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలన్నారు. డ్రైనేజీ ప్రదేశంలో నుంచి నీటి పైపులు వల్ల లీకులు ఉండే ఆ నీరు ట్యాంకులలో చేరి



కలుషితమవుతాయన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఎక్కడ నీటి నిలువలు ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 3న జిల్లాకు సంబంధించి సర్వసభ్య సమావేశం ఉంటుందని ఆయా శాఖలకు సంబంధించి నివేదికను సిద్ధం చేసుకొని హాజరు కావాలన్నారు. ఈ సమావేశానికి జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

## – ముఖ్య అతిథిగా పాల్గొన్న నందమూరి వసుంధర దేవి

లేపాక్షి మేజర్ న్యూస్ :- ఎన్డిఎ ప్రభుత్వం పెంచిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం హిందూపురం నియోజకవర్గంలో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి చేతుల మీదుగా వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల నగదు అందజేశారు. ఈ సందర్భంగా చిలమత్తూరు మండలం దేనికేతపల్లి గ్రామానికి, లేపాక్షి మండలం చోళసముద్రం గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన వసుంధర దేవికి నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పూలమాలలు, పుష్పగుచ్చాలను అందించి ఘనంగా స్వాగతం పలుకు తూ అభినందించారు. దేమకేతేపల్లి గ్రామంలో స్వర్గీయ ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు నాయుడు, పీఎం నరేంద్ర మోడీ, డ్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వసుంధర దేవి స్వయంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెంచిన పెన్షన్ల నగదు 7000వేల రూపాయలు అందించారు. ఎన్డీఏ ప్రభుత్వం పెన్షన్లు పెంచడంతో వికలాంగులు, వృద్ధులు, వితంతువులు చాలా ఆనందం గా ఉన్నారని వసుంధర దేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వసుంధర దేవి విలేకరులతో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఎన్నికల్లో ఏ హామీ ఇచ్చిందో ఆ హామీ మేరకు మొదట వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్లు పెంచుతూ గడిచిన మూడు నెలలు నగదు



కూడా అందజేయడం తో లబ్ధిదారుల్లో చాలా ఆనందంగా ఉంద న్నారు. నందమూరి బాలకృష్ణని మూడుసార్లు ఎమ్మెల్యేగా చేయడం చాలా సంతోషమని ఈ ప్రాంత ప్రజలకు రుణపడి ఉంటామని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో నందమూరి బాలకృష్ణ ఏ హామీ ఇచ్చారో ఆ హామీ మేరకు హిందూపురం నియోజకవర్గం లో అభివృద్ధి కార్యక్రమాల చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల కన్వీనర్ జయప్ప, ఎంపీటీసీ లలితమ్మ,ఆనంద్ కుమార్,వెంకటేష్, సూర్య ప్రకాష్,రామాంజనమ్మ,వెంకట లక్ష్మమ్మ ,అరుణ, ప్రభాకర్ రెడ్డి, జయచంద్ర,జనసేన లేపాక్షి అధ్యక్షుడు బాలాజీ తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు తప్పకుండా న్యాయం చేస్తామని భరోసా

## – పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

బుక్కపట్నం మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఎంతో ఉదారంతో మానవత్వం చూపారు. పుట్టపర్తి నియోజకవర్గం లో ఎంతో ఆర్భాటంగా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా అక్కడక్కడా చోటు చేసుకున్న తీవ్ర విషాద సంఘటనలతో ఆమె చలించిపోయి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అలాంటి సంఘటన పుట్టపర్తి నియోజకవర్గంలో ఎదురైంది. బుక్కపట్నం మండలం లింగప్ప గారి పల్లి చెందిన వయోవృద్ధుడు గాజుల వెంకటరాముడు (105) ఇంటి వద్దకు ఫించన్ ఇవ్వడానికి వచ్చిన సచివాలయ ఉద్యోగులు అతనితో వేలిముద్ర తీసుకునే సమయంలో వయో వృద్ధుడు అకస్మాత్తుగా గుండె పోటుతో మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి నీ వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేస్తూ సంతాపం తెలియజేశారు. ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. మృతుడి కి వేలిముద్ర పడకపోవడంతో ఫించన్ ఇవ్వడానికి సాంకేతిక సమస్య అడ్డు రావడంతో ఫించన్ ఇవ్వడానికి స్వయంగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పందించి మానవత్వం చూపారు . ఆ పింఛన్ డబ్బులను ఆ కుటుంబానికి ఆమె స్వయంగా ఫోన్ పే ద్వారా రూ.7000 లు చెల్లించారు. దీనికి గ్రామస్తులు ఎమ్మెల్యే ప్రశంసించి అభినందించారు. అలాగే ఓడి చెరువు మండలం కొండకమార్ల పంచాయతీ ఓబుల్ రెడ్డి



పల్లి కి చెందిన వికలాంగురాలైన ఆదిలక్ష్మి కి గత వైసిపి ప్రభుత్వం తప్పిదం వల్ల ఆమెకు ప్రభుత్వ పింఛన్ రాకపోవడంతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్వయంగా స్పందించి కొంత ఆర్థిక సాయం చేశారు. దీనికి వికలాంగురాలు ఎమ్మెల్యే చేసిన ఆర్థిక సాయం తో సంతొషం వ్యక్తం చేశారు. అర్హులై ఉండి పింఛన్ రానీ లబ్ధిదారులకు ఇలా పలుచోట్ల నియోజకవర్గం లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి దృష్టికి రావడంతో వారికి ప్రభుత్వం ఫించన్ మంజూరు అయ్యేలా చూడాలని ఆయా అధికారులకు అక్కడిక్కడే ఆదేశాలు ఇచ్చారు.

## మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం



కలెక్టరేట్ వద్ద మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పోరాటం వల్లే రాష్ట్రంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్ల సొమ్మును ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెంచిందని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా నాయకులు సామ్రాట్ మధు మాదిగ పేర్కొన్నారు. సోమవారం అనంత కలెక్టరేట్ వద్ద మందకృష్ణ మాదిగ, ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటాలకు ఎమ్మార్పీఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వృద్దులు, వితంతవులకు ఫించన్ల సొమ్ము రూ.3వేలు నుంచి రూ.4వేలు, దివ్యాంగులకు రూ.3వేలు నుంచి రూ.6వేలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి రూ.15వేలు పెంచడంతో రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన ఫించన్‌దారుల్లో ఆనందంలో ఉన్నారని, తమ జీవితాల ఇక భయడాల్సిన అవసరం లేదని, పింఛన్ సొమ్ము తమ భరోసగా జీవిస్తున్నామని సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జేసీ శేఖర్, సీనియర్ నాయకులు నార్పల పుల్లప్ప, స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు దంపట్ల శివా, జిల్లా మహిళా అధ్యక్షులు జగ్గుల స్వతంత్ర కుమారి, జిల్లా గౌరవ అధ్యక్షులు నాగమ్మ, నగర అధ్యక్షులు పద్మావతి, నార్పల సీనియర్ నాయకులు జయరాం,మండల అధ్యక్షులు రమణ, లక్ష్మి నారాయణ, సింగనమల వెంకటేష్, మల్లిఖార్జున,బీజేపీ కాలనీ ఓబులేసు,పద్మ, రత్నమ్మ,లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించండి..

### - నగర మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర పాలక సంస్థ సిబ్బంది సమయ పాలన పాటించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు. నగరంలోని 3వ క్లస్టర్ లో సోమవారం తెల్లవారుజామున పారిశుద్ధ్య కార్మికుల మాస్టర్ ను నగర మేయర్ మహమ్మద్ వసీం పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు తప్పనిసరిగా సమయ పాలన పాటించాలని సూచించారు.మీ పరిధిలో పారిశుద్ధ్య మెరుగునకు దృష్టి సారించాలన్నారు. రోడ్లు, కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు.మీ అందరి సహకారం కృషితోనే నగరంలో పారిశుధ్యం మెరుగు సాధ్యమవుతుందన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో మేయర్ వసీం పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కమల్ భూషణ్ ,ఎమ్ హెచ్ ఓ విష్ణుమూర్తి, వైసీపీ నాయకులు ఖాజా,శీనా,బాలు ,శ్యానిటరి ఇన్ స్పెక్టర్ వెంకటేష్ ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టివిన్ పల్లిలో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీ మేరకు రూ. 4000 పింఛన్లతో పాటు, మూడు నెలల పాటు అదనంగా 1000 రూపాయలు మొత్తం కలిపి 7000 పింఛన్ను సోమవారం మండలంలోని టీఎన్ పల్లి గ్రామంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ లబ్ధిదా రులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల లో భాగంగా ఇచ్చిన హామీలో పింఛన్ల పెంపు తో పాటు ఒకటో తేదీని లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. పేదల సంక్షేమం అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులతో పాటు నాయకులు పాల్గొన్నారు.



## గురుకులాలు, కెజిబివిల్లో సీట్ల కోసం ఒక్కరోజే వందలాది దరఖాస్తులు

### - మేము నిరుపేదలం సార్... మా పిల్లలకు సీటు ఇస్తే..చదివించుకుంటాం సార్

### - స్పందనలో అధికారులను కన్నీటితో వేడుకుంటున్న విద్యార్థులు తల్లితండ్రులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్, మహాత్మజ్యోతిబాపూలే, కస్తూరిబా గాంధీ పాఠశాలలు (కెజీబీవి) పాఠశాలల్లో ప్రవేశ సీట్ల కోసం సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందనలో ఒక్కరోజే వందలాది ధరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా గ్రామీణ నిరుపేద ఎస్సీ,బీసీ కులాలకు చెందిన ప్రజలే తమ పిల్లల సీట్లు కోసం కలెక్టరేట్‌కు తరలివచ్చారు.ఈ సందర్భంగా స్పందనలో జిల్లా అధికారులతో విద్యార్థుల తల్లితండ్రులు కన్నీంటిప ర్యతంతో సీట్ల కోసం వేడుకుంటున్నారు. తల్లితండ్రులు అందరూ కూడా మా కొడుకుకు ప్రవేశ పరీక్షలో 11 మార్కులు వచ్చాయి, మా కూతురుకి 13 మార్కులు వచ్చాయి సార్... ప్లీజ్ సార్... సీటు ఇవ్వం డి....సార్ అని వేడుకుంటున్నారు. విద్యార్థులతల్లి, లేదా తండ్రి లేని పిల్లలు కూడా తమ కుటుంబ సభ్యులతో కలసి వచ్చి అధికారులతో సీటు కోసం విన్నవించుకుంటున్నారు. ప్రవేశ పరీక్షలో మెరిట్ మార్కులు ఉంటేనే తాము సీటు ఇవ్వగలం... మార్కులు లేకపోతే తమ చేతుల్లో ఏమి లేదని... విద్యార్థుల తల్లితండ్రులతో జిల్లా అధికారులు చెబుతున్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గురుకులాలు, కెజీబివి మిగిలిన సీట్ల భర్తీపై జెడ్పి సిఈవో ఆధ్వర్యంలో కమిటి వేశారని, ఆ కమిటి ఆధ్వర్యంలో మిగిలిన సీట్ల భర్తీపై విచారించి భర్తీ చేస్తారని తమ చేతుల్లో ఏమి లేదని ఆయా గురుకులాల కన్వీనర్లు, కెజీబీవీ అధికారులు తెలియజేస్తున్నారు. అయితే ఎస్సీ,బీసీ నిరుపేద విద్యార్థుల తల్లితండ్రులు గురుకులాలు, కెజీబీవి సీట్ల కోసం పడుతున్న



సీటు ఇవ్వాలని అంబేద్కర్ గురుకులాల డీసీవో ఏ.మురళీకృష్ణను కన్నీంటితో వేడుకున్న ఓ మహిళ

అవస్థలు వర్ణతీతం. జిల్లాలో వందల సంఖ్యలో సీట్లకు అనుమతి ఉంటే వేలాది ధరఖాస్తులు వస్తున్నాయి. దీంతో వేలాది మంది విద్యార్థులు తల్లితండ్రులు నిరాశ, ఆవేదనతో వెనుతిరుగుతున్నారు. జిల్లాలో నెలకొన్న పరిస్థితులను, గురుకులాలు,కెజిబివిలకు ఉన్న ప్రాధాన్యతను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులుతో అనుమతులు తీసుకుని జిల్లా వ్యాప్తంగా అదనపు సౌకర్యాలు ఉన్న ఎస్సీ,బీసీ గురుకులాల్లో అదనపు సీట్లు కేటాయించి పేద విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉంది.

## మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం

**- పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట**

గాండ్లపెంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కంది కుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తు న స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ ఎన్ని కల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన 15 రోజుల్లోనే పింఛన్లు పెంపకంపై సంతకం చేసి ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి రూ.4,000 పింఛన్ ఇస్తూ.. గడిచిన నెల లకురూ. 3000 రూపాయల తో కలిపి రూ. 7000 వేలు పింఛన్ దారులకు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకే తగ్గుతుందన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా పింఛన్లు పెంచుతా మని రూ. 1000 పెంచ దానికి నాలుగు సంవ త్సరాలు కాలం పట్టిం దని, మాట తప్పిన జగన్మోహన్ రెడ్డిని ఇంటి బాట పట్టించా రని, ఈ సందర్భంగ ఆయన అన్నారు. మొదటి సంతకం ఇచ్చి న మాట ప్రకారం డీఎస్సీ ఫైల్ పైనే సంత కం చేశారని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం రద్దు చేయడం జరిగిం దని ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చే దిశగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. వాలంటీర్లు లేకపోతే పింఛన్లు పంపిణీ చేయలేమని అని గత ప్రభుత్వ పాలకులు చెప్పారని, ప్రస్తుత ప్రభుత్వం చెప్పినట్లుగా సచివా లయ ఉద్యోగస్తుల తోనే



పింఛన్ల ప్రక్రి యను మొదటి రోజునే 90 శాతం పైగా పంపి ణీ చేయడం జరిగిం దని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి బాటలో నడుస్తుందని ఆయన ఈ సందర్భం గా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీ నర్ సీఎం కొండయ్య, స్థానిక సర్పంచ్ రహమతుల్లా, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు వెంకటర మణారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ ప్రసాద్, మాజీ సర్పంచ్ కాకర్ల రవీందర్ రెడ్డి , దొని కొండ ఆనంద్, అక్రమ్ బాషా, సర్పంచ్ శివప్ప నాయుడు, జనసేన నాయకురాలు గాజుల సత్యవతి మండల కన్వీనర్ రవీంద్ర నాయక్, బిజెపి నాయ కులు కేశవరెడ్డి, బూత్ కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు, నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

నల్లమాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం వృద్ధులు, వితంతువులు ఇతర వర్గాల వారికి నెలకు 4000 రూపాయలు పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుం దని ఏప్రిల్ నెల నుండి మూడు నెలల బకాయి కలిపి అందించ నున్న ట్లు ఎన్నికల మేనిఫె స్టోలో వివరించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగానే సోమవారం కొండ కింద తండాకు చెందిన రవీం ద్ర నాయక్ ఆధ్వర్యం లో చంద్రబాబు నాయుడు చిత్రప టానికి పాలాభిషేకం నిర్వహించి, పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిలుపు కోవడం తోపాటు రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తారని, సీఎం బాటలోనే తాము కూడా పైన ఇస్తామని సీఎం చంద్రబాబు నాయుడు ని ఆద ర్శంగా తీసుకుని గ్రామాలలో పేద ప్రజల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయడం తో పాటు సామాజిక సేవ కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ అయితే పాటు గ్రామస్తులు ఉన్నారు. అదేవిధంగా పులగం పల్లి



లో సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి అధ్యక్ష తన పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. గ్రామ కార్యదర్శి మస్తాన్ సచివాలయ సిబ్బంది ద్వారా 95 శాతం సోమవారం సాయంత్రా నికి పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహిం చినట్లు వారు తెలిపారు. దీంతో అవ్వ, తాతల ముఖాలలో చిరున వ్వులు వెల్లువిరి సాయి.

# నేటి నుంచి వికసిత్ భారత్ స్పోర్ట్స్ ఫెస్ట్

### - సర్వజన ఆసుపత్రి వైద్యులు సిబ్బందికి క్రీడా పోటీలు

### - నేడు పిటిసి క్రీడా మైదానంలో ప్రారంభోత్సవ కార్యక్రమం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, : వికసిత్ భారత్- స్పోర్ట్స్ ఫెస్ట్ లో భాగంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వైద్యులు, ఉద్యోగులు, సిబ్బంది ప్రత్యేకంగా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎలక్ట్రికల్ ఇంజనీర్ హరి ప్రసాద్ వెల్లడించారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం నగరంలోని పిటిసి క్రీడా మైదానంలో ఉదయం 9 గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు, ఆర్గనైజింగ్ డాక్టర్ హేమలత, డాక్టర్ శంకర్ నారాయణాలు ముఖ్య అతిధులుగా హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖకు చెందిన ఉద్యోగులకు సిబ్బందికి ప్రత్యేకంగా క్రీడా పోటీలను నిర్వహించి వారిలో ఉత్సాహాన్ని నింపేందుకు కేంద్ర ప్రభుత్వా నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో వైద్యులు ఉద్యోగులు సిబ్బంది హాజరవుతారన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



తాడిపత్రి మేజర్ న్యూస్ : దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు తాడపత్రి మండలంలో వెంకట రెడ్డి పల్లి గ్రామం సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు, బిజెపి నాయకులు ఇంటింటికి వెళ్లి పెన్షన్ లబ్ధిదారునికి 7వేలు రూపాయలను గడపగడపకు వెళ్లి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ ఎం సి రామకృష్ణారెడ్డి,సి రమేష్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు పి రాంబాబు,భూపాల్ రెడ్డి,రామ్నాథ్ రెడ్డి,రామ్మోహన్ రెడ్డి,చిన్నపుల్లా రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సలీం బాషా మరియు పంచాయతీ సర్వేయర్ విష్ణు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైద్య శాఖ మంత్రిని కలిసిన హంస జిల్లా శాఖ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : హెల్త్ మినిస్టర్ సత్య కుమార్ ను గౌరవపూర్వకంగా హంస అనంతపురం జిల్లా టీం నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ నందు కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పామన్న, జిల్లా కన్వీనర్లు ఎండి షఫీ, కోకిల చాముండేశ్వరి మరియు మహేంద్ర బాబు, రవీంద్రబాబు, వేణుగోపాల్, సిటీ ప్రెసిడెంట్ కుల్లాయి బాబు సెక్రటరీ భక్తర్ అలీ ఖాన్, ట్రెజరర్ ఎల్లప్ప అసోసియేట్ శోభారాణి వైస్ ప్రెసిడెంట్ అలివేలు మంగమ్మ తిప్పేరుద్రమ్మ అంజనమ్మ సంధ్యా అరుణ జమున రాఘవ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తాడిపత్రి మేజర్ న్యూస్: పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో బాల్య స్నేహితులు సోమవారం తాడిపత్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కలుసుకున్నారు. 2000-2003 లో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత మొదటిసారి కలుసుకున్నారు. కళాశాల ప్రాంగణంలో సుమారు 40 మంది కలిసి సంతోషంగా, సరదాగా గడిపారు. ఒక్కసారిగా అందరూ కలుసుకోవడంతో గత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ మనస్ఫూర్తిగా నవ్వుకున్నారు. అనంతరం విద్యను అభ్యసించిన గురువులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు వద్దిసత్యం, పూర్వపు లెక్చరర్ నాగేశ్వర్ రెడ్డి, లెక్చరర్ విజయలక్ష్మి,విద్యార్థులు లక్ష్మీకరణ, విజయలక్ష్మి, మల్లికార్జున, రంగనాథ్ బాబు, కె అరుణ్ కుమార్, గోపాల్, మరియు పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.



# పండుగలా సామాజిక పింఛన్ల పంపిణీ

### - ఇచ్చిన మాట తప్పని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు - ఎమ్మెల్యే సతీమణి వసుంధర దేవి



హిందూపురం మేజర్ న్యూస్:- హిందూపురం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి పాల్గొన్నారు. స్థానిక నియోజక వర్గం పరిధిలో చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం రూరల్ మండలల్లో ఒక్కో పంచాయతీ చొప్పున, హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో మూడు వార్డులలో పెన్షన్ ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి సోమవారం పాల్గొన్నారు. చిలమత్తూరు మండలం దేమకేతేపల్లి గ్రామంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వృద్దులకు రూ. 7 వేలు పెన్షన్ల పంపిణీ ఆమె చేతుల మీదుగా ప్రారంభం జరిగింది. అనంతరం లేపాక్షి మండలం చోళ సముద్రం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా అధికారులు సచివాలయ సిబ్బందితో పాటు చిలమత్తూరు టీడీపి, జనసేన పార్టీ, బీజేపీ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొని నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్ల పంపిణీ చేశారు. 25 వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్దారులకు ఇంటి వద్దకే పింఛన్ పంపిణీ కార్యక్రమం కౌన్సిలర్ రఘు, బిజెపి ఆదర్శ కుమార్ చేతుల మీదుగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మునిసిపాలిటీ పరిధిలోని 31 వ వార్డులో పింఛన్ల కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చక్రవర్తి ( చక్రి ) ఆద్వర్యంలో నాయకులు ప్రభు పాల్గొనడం జరిగింది. నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు బోయపేటలోని 20 వ వార్డులో విజయ లక్ష్మి ఆద్వర్యంలో రూ. 7000 లు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ కాలనీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ చిత్ర పటాలకు రంగప్ప ఆధ్వర్యంలో పాలభిషేకం చేసి అనంతరం పెన్షన్లు పంపిణీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది చేతుల మీదుగా ప్రారంభం అయింది. శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురంలోని 4 వ వార్డులో త్యాగరాజు నగర్ లో ఒకటో తారీకు ఇంటింటికి పెన్షన్ పంపిణీ కార్యక్రమం వృద్ధులకు పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 4 వ వార్డ్ టిడిపి నాయకులు ఎండి. షరీఫ్, వెంకట రమణ,కలీం, అశోక్, జహంగీర్ భాష,ఇస్మాయిల్, ఇమ్రాన్ భాష మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా 12 వ వార్డులో పింఛన్ల పంపిణీ ఘనంగా జరిగింది. ఇచ్చిన మాట ఇచ్చినట్టుగా ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పెన్షన్ రూ. 4000 చేస్తామన్న మాటకు కట్టుబడి వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యని తెలుగుదేశం పార్టీ 12 వ వార్డు కౌన్సిలర్ రహమత్ బీ సోమవారం పేర్కొన్నారు. జూలై నెల రూ.4 వేలు మరియు మూడు నెలల్లో ఇవ్వాల్సిన రూ. 1000 కలిపి మొత్తం రూ.7000 లను12 వ వార్డులో ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల ప్రకారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తో పాటు తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు,సచివాలయం సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

# పులమతిలో అట్టహాసంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



లేపాక్షి మేజర్ న్యూస్:-మండల పరిధిలోని పులమతి పంచాయతీ గ్రామాలైన పులమతి బసవన్నపల్లి, సడ్లపల్లి, తిలక్ నగర్ ,సలామత్ నగర్ గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు స్థానిక తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అధికారులతో వెళ్లి వృద్దులు, వికలాంగులు ,వితంతువుల కు ఇంటి వద్దకే పెన్షన్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం బాధ్యతలు స్వీకరించిన వెంటనే మొదట పెట్టిన నాలుగు సంతకాల్లో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో 3000 రూపాయలు పెన్షన్ ని ఒకేసారిగా 1000 రూపాయలు పెంచుతూ 4000 రూపాయలు చేయడం జరిగింది. అదేవిధంగా ఎన్నికల సమయంలో మూడు నెలలకు 1000 రూపాయలు చొప్పున 3000 రూపాయలు, మొత్తం 7000 రూపాయలను ఇచ్చిన మాట ప్రకారం అందజేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రమే ఉన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి కి, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మారుతి ప్రసాద్, కోటిపన్న, అశ్వర్థ నారాయణ , రవీంద్ర కుమార్, బాబావలి,శివానంద, వెంకటేష్,రమేష్, నాగభూషణాచారి, బాబా ఫరీద్, అంగడి శ్వరతప్ప, కలీం,ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం : ఎమ్మెల్యే బండారు శ్రావణి

గార్లదిన్నె మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి సీఎం నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి శ్రావణి అన్నారు . మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కీ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతర ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇంటి వద్దకే పెన్షన్ 4 వేల రూపాయలు మరియు మూడు నెలల బకాయిలు 3వేలు మొత్తం 7వేలు అందించి నిరూపించామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పెరిగిన పింఛన్ 4 వేల రూపాయలు మరియు మూడు నెలల బకాయిలు 3వేలు మొత్తం 7వేల రూపాయలు అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్న అవ్వాతాతలు, అక్క చెల్లెమ్మలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ మాట్లాడుతూ... మండలం కేంద్రంలోని ఎస్సీ కాలనీలో రోడ్లు, బీటీపీ కాలువతో పాటు డ్రైనేజీ పనులు పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటానని ఆమె హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో డిపిఓ ప్రభాకర్ రావు,మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి, గాండ్ల విశాలాక్షి, సీఐ శ్రీధర్ ఎస్సై గౌస్,ఎంపీడీవో వెంకటలక్ష్మి, తాసిల్దార్ విజయ్ కుమార్, పంచాయత్ సెక్రటరీ రవిచంద్ర, గేట్ కృష్ణారెడ్డి,మండల కన్వీనర్ బోలె పాండు, ,బాలకృష్ణ, చల్ల నాగరాజుకోటంక సుబ్బు ,గుత్తా హరి, రాయుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## వేరుశనగ పంటను పరిశీలించిన ఏడిఏ

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధి లోని బాలసముద్రం గ్రామా నికి చెందిన నారాయ ణరెడ్డి పొలంలో వేసిన మిరప, మొక్కజొన్న పంటలు, వెంకట నారాయణ సాగుచే సిన వేరుశనగ పంట ను సోమవారం ఏడిఏ సనవుల్లా పరిశీలించా రు. అనంతర ఆయన పంటలకు సోకిన తెగుళ్లపై అందించా ల్సిన మందుల గురిం చి రైతులకు వివరిం చారు. పురుగులను సమూలంగా నివారించుకోవచ్చని రైతులకు సూచించడం జరిగింది. అదేవిధంగా మొక్కజొన్నలో నాణ్య మైన అధిక దిగుబడి సాధించాలంటే 75 రోజుల పంట కాలంలో మొక్కజొన్న యొక్క కంకి వచ్చిన ఒకటిన్నర అడుగు పై భాగంలో పై కొనలను కత్తిరించడం వల్ల మొక్కజొన్న లో అధిక దిగుబడిని సాధించవచ్చు అని రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్య క్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.శ్రీహరి నాయక్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సాయి ప్రీతి, రైతులు పాల్గొనడం జరిగింది.

## సత్యసాయి జిల్లా వాల్మీకి అధ్యక్షుడిగా వాల్మీకి అశోక్ ఎన్నిక



తనకల్లు, మేజర్ న్యూస్ : రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం (ఆర్ వి ఎస్ ఎస్) సత్య సాయి జిల్లా అధ్యక్షు డిగా బాల సముద్రం పంచాయతీ కొక్కంటి క్రాస్ కు చెందిన వాల్మీకి అశోక్ ను రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం బంగారు కృష్ణమూర్తి , రాష్ట్ర కమిటీ సభ్యు లు ఎన్నుకోవడం జరి గింది. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న వాల్మీకుల అభి వృద్ధి, హక్కులు కృషి చేస్తానని తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు ఎం బంగారు కృష్ణమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్లపల్లి మోహన్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఆనంద్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ లు పంపిణీ కార్యక్రమంకు విచ్చేసినా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి కి పసులూరు గ్రామ ప్రజలు సోమవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్ర పటంకు పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి, ఇంటి ఇంటి దగ్గరకి వెళ్లి పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ లు రూ.7000/- రూపాయలు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి , మండల కన్వీనర్ అశోక్ కుమార్ , గ్రామ టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేశన్న, మల్లేష్,సిద్ధారంపురం ఎంపీటీసీ, నాగలక్ష్మి,మాజీ సర్పంచ్ రామకృష్ణ రెడ్డి, సాధికార కమిటీ జిల్లా డైరెక్టర్ పూజారి రమేష్,వాసు దేవా రెడ్డి, ఈరప్ప, వెంకటరాముడు,మాజీ ఉప సర్పంచ్ కాట్ల పెద్దన్న,హరి, శివయ్య,రవి,పవన్ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందికుంట



తనకల్లు, మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాకముందు ఇచ్చిన హామీ ప్రకారం పెంచిన 4000 రూపాయలతో పాటు ఏప్రిల్ నెల నుండి 1000 చొప్పున కలిపి 7000 రూపాయల పంపిణీ కార్యక్రమంలో కదిరి టిడిపి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొనడానికి వి చ్చేయగా మండల నాయకులు ప్రజలు హారతులతో బానిసం చాలతో ఘన స్వాగ తం పలికారు. సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాన్ని ప్రజలం దరూ ఆదరించారని వారికి అండగా ఉంటా మని తెలియజేశారు. మండల వ్యాప్తంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయు డు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభి షేకాలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు పార్టీ కార్యకర్తలు నాయకు లతో పాటు ప్రజలు నిర్వహిస్తున్నారని, పేద ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నడుచు కొని వారిని సంతృప్తి పరచడమే తెలుగుదే శం పార్టీ లక్ష్యమ న్నారు. మనం మన పిల్లలు సమాజం సమాజంలో ఉన్న అసమానతలు వీటి భవిష్యత్తు కోసమే తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని, మరొకసారి గుర్తు చేశారు. ఏ ఒక్కరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి ప్రభుత్వ అందిస్తున్న పథకాలను సద్విని యోగం చేసుకొని, ఆర్థిక పుష్టి సాధించు కోవాలన్నారు. రాష్ట్రం లో త్వరలో అభివృ ద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగేలా ప్రణాళి కలు రూపొందించ బడుతున్నాయని, యువతకు ఉపాధి రైతులకు, కార్మికు లకు ,కర్షకులకు అన్ని వర్గాలకు సమ న్యా యం చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి,కుంచె నాగేంద్రప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు కావలి ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, రాజారెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, ప్రభాకర్ రెడ్డి, దేశాయ్ విదుర శేఖర్ రెడ్డి ,పీజీ మల్లికార్జున, అరటికాయలు రవి, సోంపాల్యం నాగభూ షణ, హరి నాయక్, బ్రహ్మానందరెడ్డి, మహబూబ్ బాషా, దస్తగిరి, గేమే నాయక్ తండ సర్పంచ్ కాంతమ్మ, తోట సరోజమ్మ శోభారాణి దినకర ప్రసాద్ నాయుడు, శ్రీధర్ రెడ్డీ, ఉత్తన్న నాయక్, శ్రీరాములు నాయక్, మాజీ ఎంపిటిసి రమణ, గోవిందు, కొట్టూర్ నారాయణ స్వామి, రామంజులు రెడ్డీ, రెడ్డెప్పరెడ్డి, చిన్నప్ప, చంద్రప్ప, ఓబులేసు, శంకరతో బాటు మండలంలోని నాయకులు, కార్య కర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంకోసమే పరిష్కార వేదిక

**– ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి.. జిల్లా ఎస్పీ ..**



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 26 ఫిర్యాదులు స్వీకరించి, వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో వీటిని పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్ విష్ణు , దిశా డిఎస్పి శ్రీనివాసరావు,ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్

**– సంక్షేమ పండుగల పెన్షన్ల పంపిణీ –చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అస్మిత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**

**– ఆనంద వెల్లువ లో పెన్షన్ దారులు**



తాడిపత్రి మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పేదలకు అండగా నిలిచింది. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం తాడిపత్రి నియోజకవర్గం వ్యాప్తంగా ఘనంగా సోమవారం ప్రారంభించారు. గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది, ఇతర శాఖలకు చెందిన అధికారులతో ఉదయం 6 గంటలకే ఇంటింటికి వెళ్లి పంపిణీ చేపట్టారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో అధికారులతో పాటు కౌన్సిలర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, పలుచోట్ల పాల్గొన్నారు.

### పండుగలా పెన్షన్ పంపిణీ

సంక్షేమ పండుగల పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. పట్టణంలో వార్డు వార్డుకు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, అధికారులు తిరుగుతూ ఇంటింటికి వెళ్లి పండుగ వాతావరణంలా పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పెన్షన్ కార్యక్రమంలో భగత్ సింగ్ నగర్ లో 30 వార్డ్ కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున,33, 34 వార్డులలో కౌన్సిలర్ విజయ్, గన్నెవారిపల్లి కాలనీలో ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి, వీరితోపాటు పలుచోట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి నాయకులు, జనసేన నాయకులు పాల్గొని పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

### సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నియోజకవర్గ వ్యాప్తంగా పట్టణ, మండల, గ్రామాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి చిత్రపటాలకు పలాభిషేకం నిర్వహించారు. పెన్షన్ పొందిన లబ్ధిదారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, బిజెపి నాయకులు పాల్గొని పలుచోట్ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

### ఆనంద వెల్లువలో పెన్షన్ దారులు

ఆనంద వెల్లువలో పెన్షన్ దారులు ముగిపోయారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, కల్లుగీత కార్మికులు, మత్స్య కారులు, కళాకారులు, డప్పు కళాకారులు, ట్రాన్స్‌జెండర్స్ వంటి వారికి 3 వేల నుంచి 4వేల రూపాయల పింఛను పెరిగింది. దివ్యాంగులకు రూ. 3వేల నుంచి ఒకేసారి 6 వేలు , తీవ్ర అనారోగ్యంతో బాధపడేవారికి రూ. 5 వేలు నుంచి 15వేలు తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేశారు. అలాగే పెండింగ్ బకాయిలు ఏప్రిల్, మే,జూన్ 3వేలు కలిపి 7వేల రూపాయల చొప్పున ఫించన్లు అందజేయడంపై లబ్ధిదారులు చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుతూ సంతోషం వ్యక్తం వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని బత్తలపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఇదే గ్రామానికి చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దేవాంగం జగదీశ్వర తన తండ్రి దేవాంగం చిదాంబరప్ప జ్ఞాపకార్థం పాఠశాలలోని విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేసినట్టు తెలిపారు. జగదీశ్వర్ పలు మండలాల్లో ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు విద్యను అభ్యసించడమే కాక సంచార జాతుల పిల్లలకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారికి విద్య తోపాటు అల్పాహారం అందిస్తున్నట్లు తెలిపారు. నిరుపేద మహిళలకు తన వంతు కృషిగా ఆర్థిక సాయం చేయడమే కాక, సత్య సాయి విదేశీ భక్తుల ఆర్థిక సహాయ సహకారాలతో మహిళలకు భరోసా కల్పిస్తున్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో, జగదీశ్వర్ కుటుంబ సభ్యులు పద్మావతమ్మ, సాయి లీల, విజయలక్ష్మి ,పార్వతి, రేవంత్ కుమార్, ఉపాధ్యాయులు లక్ష్మీపతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ పంపి నీ పట్ల ఉపాధ్యాయులు పిల్లలు సంతోషం వ్యక్తం చేశారు.

## పుట్టపర్తిలో పండుగ వాతావరణం

### – ఐ టిడిపి ఇంచార్జ్ జై ప్రకాష్



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణం నేడు నెలకొందని ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామి నిలబెట్టుకోన్న నేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారని, వృద్ధులు వికలాంగులు వితంతువుల కుటుంబాల్లో నేడు ఎనలేని ఆనందం ఉందని ఐటీడీపీ నియోజికవర్గ అధ్యక్షుడు కొత్తపల్లి జయప్రకాష్ పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి తారకరామ నగర్ లో పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఇంటి వద్దనే అట్టహాసంగా నిర్వహించారు. చంద్రబాబు చిత్రపటానికి పెన్షన్ దారులతో కలసి కొత్తపల్లి జయప్రకాష్ పాలాభిషేకం చేశారు అనంతరం ఇంటింటికి వెళ్లి పెన్షన్ దారులతో పథకం గురించి వివరించి పెన్షన్ చేతికి అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష్మన్న కేశప్ప సాకే సుధాకర్ బ్రహ్మ అయిషా కృష్ణ శ్రీరాములు పాల్గొన్నారు.

## మాదిగ జనజాతరకు తరలిరండి

### –ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మెచ్చిరి జయప్రకాష్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ 30వ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా ఈదమూడిలో ఈనెల 07న మాదిగ జనజాతరను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసిరిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతన నిర్వహించే మాదిగ జాతరకు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మాదిగలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కన్వీనర్ మెచ్చిరి జయప్రకాష్ పిలుపునిచ్చారు. సోమవారం నగరంల మాదిగ జాతర కార్యక్రమ కరపత్రాలను ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలతో కలసి జయప్రకాష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, మాదిగల హక్కుల సాధన, అభివృద్ధే లక్ష్యంగా 30 ఏళ్ల క్రితం ఎమ్మార్పీఎస్ అవిర్భవించిందన్నారు. నాటి నుంటి నేటి వరకు ఎమ్మార్పీఎస్ ఎన్నో పోరాటాలు,ఎన్నో విజయాలను సాధించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనంతపురము పాండుగయ్య, శింగనమల నియోజకవర్గం ఇంచార్జ్ కోటంక రామాంజనేయులు,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులుభాను ప్రకాష్ ,ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



# నీట్ పరీక్ష ఫలితాలపై సమగ్ర విచారణ జరపాలి - పీడీఎస్‌యూ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్‌కళాశాలల్లో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ నిర్వహించిన నీట్ పరీక్ష నిర్వహణ, ఫలితాలపై సమగ్ర విచారణ జరపాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ.భూషణం, కె.భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం నగరంలో స్థానిక రైల్వే స్టేషన్ నుండి టవర్ క్లాక్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు జిల్లా అధ్యక్షులు ఉమేష్ నాయక్ అధ్యక్షత వహించగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈ.భూషణం, కె.భాస్కర్ మాట్లాడుతూ నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్, దేశ వ్యాప్తంగా వైద్యవిద్యా కోర్సులు చదవాలనుకునే 24 లక్షల మంది విద్యార్థులు మే 5న ప్రవేశ పరీక్ష రాసారన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) నీట్ యూజీ- 2024 పరీక్ష నిర్వహణ సక్రమంగా నిర్వహించకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. మార్కుల్లో అవకతవకలు విడుదల చేసిన ఫలితాలలో 67 మంది విద్యార్థులకు ఫస్ట్ ర్యాంక్ రావడం వారిలో ఎనిమిది మందిది ఒకే కేంద్రం కావడం గమనర్హమన్నారు. దేశవ్యాప్తంగా 4750 పరీక్ష కేంద్రాలలో పరీక్షలు సజావుగా నిర్వహించినట్లు చెప్పడం కేవలం 6 కేంద్రాల్లో మాత్రమే సమస్య



వచ్చిందని చెప్పడం చాలా దుర్మార్గమని అన్నారు. తక్షణమే నీట్ పరీక్ష రాసిన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విచారణ జరిపి మరోసారి నీట్ పరీక్ష నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పీ డీ ఎస్ యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మహర్షి, సహయ కార్యదర్శి కె. నాని, కోశాధికారి మహేంద్ర బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్, రాష్ట్ర నాయకులు రాంబాబు,వినోద్, అఖండ, సత్యసాయి జిల్లా కార్యదర్శి నిరంజన్, నగర కార్యదర్శి శంకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయుల ఆశ్రమంలో అఖిలేష్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు

### – నిరుపేద మహిళలకు పండ్లు పంపిణి చేసిన ఎస్పీ జిల్లా అధ్యక్షులు బాబాఫకృద్దీన్



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : దేశంలో వెనుకబడిన వర్గాలకు ఒక మార్గదర్శిగా.. యువతకు రాజకీయాలలో స్ఫూర్తిని నింపే నాయకునిగా ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ దేశానికే గర్వకారణంగా నిలిచారని సమాజ్ వాదీ పార్టీ (ఎస్పీ)జిల్లా అధ్యక్షులు ఎంసి బాబా ఫకృద్దీన్ పేర్కొన్నారు. సోమవారం ఆయన తమ పార్టీ నాయకులతో కలిసి స్థానిక కమలానగర్ లోని నిరాశ్రయుల ఆశ్రమంలో నిరుపేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబా ఫకృద్దీన్ మాట్లాడుతూ అతి పిన్న వయసులోనే యూపి సీఎం గా బాధ్యతలు స్వీకరించి ఉత్తర్ ప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడిపించిన అఖిలేష్ యాదవ్ దేశానికే స్ఫూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మైనార్టీ నాయకులు షేక్‌నిజాం, భాస్కర్, గుజ్జల సురేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## రమణకొట్టాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం కురుగుంట పంచాయితీలోని రమణ కొట్టాలులో సోమవారం సచివాలయ అధికారులతో కలసి ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు యు.రమణ మాదిగ ఫించన్ దారుల ఇళ్ల వద్దకే వెళ్లి రూ.7వేలు పింఛన్ నగదును పంపిణి చేశారు. ఈ సందర్భంగా యు.రమణ మాదిగ మాట్లాడుతూ వృద్దులకు, వితంతువులకు రూ.3వేలు నుంచి రూ.4 వేలు, వికలాంగులకు రూ.6వేలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి రూ,15,000 పెంచడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. పింఛన్ల సొమ్ముతో వృద్దులు, వికలాంగుల్లో హర్షాతీరేకాలు వ్యక్తమవుతున్నాయని, వారి జీవితాలకు భరోసా కల్పించిందని కొనియాడారు.



## ఆశా వర్కర్లపై వేధింపులు ఆపాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న ఆశా వర్కర్లపై ప్రభుత్వ పై అధికారులు వేధింపులకు పాల్పడే వారి పై చర్యలు తీసుకోవాలని సోమవారంఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి నాగవేణి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్ అనంతపురం జిల్లా కలెక్టరు వి.వినొదు కుమార్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాదుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ ఆశా వర్కర్లు హసీనా వెంకటలక్ష్మి నాగమణి రమాదేవి సులోచన పార్వతి దివ్య చాందిని ప్రజలకు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పింఛన్ సొమ్ము పెంపుతో వృద్ధులకు భరోసా..



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా ఫించన్ సొమ్ము ను రూ.3,000 నుంచి రూ.4,000కు పెంచడంతో వృద్దులు, వితంతువులు, వికలాంగుల జీవితాలకు భరోసా కల్పించారని టిడిపి నాయకులు వెంకటనారాయణ కొనియాడారు. సోమవారం అనంతపురము రూరల్ మండలం అక్కంపల్లి పంచాయితీ పరిధిలోని సదాశివన్ కాలనీలో ఉదయం 6 గంటల నుంచే సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ చంద్రిక, కాలనీ టిడిపి నాయకులు ఫించన్‌దారుల ఇళ్ల వద్దకే పెంచిన ఫించన్ సొమ్ము మొత్తాన్ని రూ.7వేలు అందచే యడం ఫించన్‌దారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటేష్ నాయక్, మస్తాన్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ పరీక్షలకు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

### – బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బుకొరారి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న డిఎస్సీ పరీక్షల కోసం సన్నద్ధమవుతున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు అనంతపురము జిల్లా బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంచాలకులు కుష్బుకొ రారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెట్ (టిచర్ ఏలిజిబి లిటి టెస్ట్) పరీక్షలో అర్హత సాధించిన ఉమ్మడి అనంతపురము జిల్లాకు చెందిన బి.సి., యస్.సి., యస్.టి. కులాలకు చెందిన అభ్యర్థుల నుండి డి.యస్.సి. (యస్.జి.టి, స్కూల్ అసిస్టెంట్) పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. మొత్తము 200 మందికి శిక్షణ ఇస్తామని, టేట్ పరీక్షల మార్కుల ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు సంచాలకులు తెలిపారు. ఈ శిక్షణకు జూలై 7వ తేదీ లోగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవా లన్నారు. ఆధార్, బ్యాంక్ పాస్ బుక్ , 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి జిల్లా బి.సి. స్టడీ సర్కిల్ కార్యాలయంలో ధరఖాస్తులు అందచేయాలని ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో కాని, లేదా ఫోన్ నెంబరు 08554-275575లో సంప్రదించాలని బి.సి. స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బు కొరారి తెలిపారు.

## ఎమ్మెల్యే బాలకృష్ణ సహకారంతో హిందూపురం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి..

### – సూపరింటెండెంట్ డాక్టర్ రోహిల్ కుమార్



హిందూపురం మేజర్ న్యూస్:– హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ రోహిల్ కుమార్ తెలిపారు. సోమవారం ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ గా డాక్టర్ రోహిల్ కుమార్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి ని సూపర్డెంట్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వసుంధర దేవి మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వాటికి కావాల్సిన మందులు, పరికరాలు, సిబ్బంది, తదితర సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే బాలకృష్ణ సహాయ, సహకారాలు అందిస్తారని వసుంధర తెలిపారు. హిందూపురం ఆసుపత్రి అభివృద్ధికి గతంలో ఎమ్మెల్యే బాలకృష్ణ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ తరపున వైద్యులకు వసుంధర డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా జైలులో కొత్త నేరచట్టాలపై అవగాహన సదస్సు




బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ : రెడ్డిపల్లి జిల్లాజైలులో జులై ,1 నుండి అమలులోకి వచ్చిన కొత్తనేరచట్టాలపై జైలు అధికారు లకు,సిబ్బందికి జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించుట జరిగింది. జిల్లా జైలు, అనం తపురము, ఖైదీల వ్యవసాయ క్షేత్రం, అనంతపురము అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో కొత్తనేరచట్టాలపై అవగాహనకల్పించి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లాజైలు మరియు ఓపెన్ జైలు పర్యవేక్షణాధికారి షఫీ ఉర్ రహమాన్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ నల్లప్ప, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ డిప్యూటీ చీఫ్ పెద్దన్న, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అరుణ్ చైతన్య,జైలర్లు వసంతకుమార్,నాగరాజు, అచ్చం నాయుడు, మధుసూదనరెడ్డి, డిప్యూటీ జైలర్లు,న్యాయవాదులు,జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ పంపిణీ

### – బిజెపి హిందూపురం అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్

హిందూపురం మేజర్ న్యూస్:– పట్టణంలోని 25 వ వార్డు భాస్కర పంతులు వీధి నందు వృద్ధాప్య పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి హిందూపూర్ అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే 3000 రూపాయలు ఇస్తున్న వృద్ధాప్య పెన్షన్ ఒకేసారి 1000 రూపాయలు పెంచి ప్రతినెలా నాలుగు వేల రూపాయలు పెన్షన్ చేయడం జరిగింది అన్నారు. అందులో భాగంగా నేటి నుండి సచివాలయ సిబ్బంది, వార్డ్ కౌన్సిలర్ రాఘవేంద్ర, తెలుగు యువత నాయకుడు చైతన్య తో కలిసి ఇంటింటికి వెళ్లి వృద్ధులకు నాలుగు వేల రూపాయలతో పాటు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా మూడు నెలల బాలన్స్ 3000 తో కలిపి రూ.7000 వృద్ధాప్య పెన్షన్ ఇవ్వడం జరిగింది అని తెలియజేశారు. ఈ సందర్భంగా పెన్షన్ తీసుకుంటున్న వృద్ధులు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ఎన్డీఏ కూటమికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా హిందూపురం అసెంబ్లీలో ప్రతి ఒక లబ్ధిదారుడికి ప్రతి నెల ఒకటి లేక రెండవ తేదీ లోపల వృద్ధాప్య పెన్షన్లు ఇంటి వద్దకే చేరే విధంగా చూడాలని కూటమి నాయకులకు ఆదేశాలు ఇచ్చిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కి ధన్యవాదాలు తెలియజేశారు.



# పింఛన్ లబ్ధిదారుల పండుగ..



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సోమవారం పింఛన్ల లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ పండుగ వాతావరణాన్ని తలపించింది. నూతన పింఛన్ల పంపిణీలో భాగంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటాలకు గుంతకల్లు శాసనస భ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ విభిన్న ప్రతిభా వంతుల జిల్లా అధ్యక్షుడు అప్పన్నగారి కుమార్, దివ్యాంగులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. అనంతరం టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ తో కలిసి పలు చోట్ల పింఛన్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర బిలు తదితరులు పాల్గొన్నారు.

### అమరావతికి పింఛన్ డబ్బులు విరాళం

రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి తన పింఛన్ డబ్బులను విరాళంగా అం దజేసి దాతృత్వం చాటుకున్నారు వృద్ధుడు సూర్యనారాయణ. పామిడి పట్టణం వెంగమనాయుడు కాలనీకి చెందిన సూర్యనారాయణ సోమవారం గుంతకల్లు శాసనస భ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్కు తన పింఛన్ డబ్బులను అందజేశారు. సూర్యనారాయణ రైతుకూలి పనులు చేస్తూ జీవనం కొన సాగిస్తున్నారు. రాష్ట్రానికి రాజధాని ఎంతో అవసరం అని తన పింఛన్ డబ్బులు రాజధాని నిర్మాణంకు తనవంతు సాయంగా అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్క పౌరుడు రాష్ట్ర రాజధాని నిర్మాణంలో భాగస్వాములు అవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు.

### ఆలయ నిర్మాణంకు విరాళం

పామిడి. పట్టణంలోని నారాయణస్వామి వీధి (సంతమార్కెట్)లో నిర్మిస్తున్న సుంకులమ్మ ఆలయ నిర్మాణానికి గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ విరాళం అందజేశారు. సోమవారం ఆలయం నిర్మాణానికి రూ. 50వేలు అందజేసి తన ఆధ్యాత్మిక చింతనను చాటుకున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం విరాళం అందజేసి మాట నిలుపుకున్నారని ప్రజలు అభినందించారు. ప్రజల సంక్షేమం, అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు.

## పింఛన్ల పంపిణీ పేదల జీవితాల్లో వెలుగులు : ఎమ్మెల్యే



పుట్టపర్తి మేజర్ న్యూస్: పేద ప్రజల జీవితాలలో పింఛన్ల పంపిణీ వెలుగులు నింపుతోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు, బుక్కపట్నం, నల్లమడ, ఒడిసి, అమడగూరు మండలాల పరిధిలోని పలు గ్రామాలలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పింఛన్ల పంపిణీ పండుగ పేద ప్రజల జీవితాలలో నూతన వెలుగులు నింపుతోందన్నారు. సోమవారం ఉదయం 6 గంటలకు కొత్తచెరువు లోని బీసీ కాలనీలో పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, డిఆర్డిఎ.పిడి నరసయ్య తోపాటు మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. బీసీ కాలనీలో దివంగత ఎన్టీఆర్ తో పాటు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు ఈ సందర్భంగా పాలాభిషేకం చేశారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఎన్నికలలో ఇచ్చిన తొలి హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలబెట్టుకున్నారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం బుక్కపట్నంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి తేరు కూడలిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బుక్కపట్నం లోని దళిత కాలనీలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న కృతిక్ అనే వ్యక్తికి ఎమ్మెల్యే 15 వేల రూపాయల పింఛన్ అందజేశారు. అనంతరం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుముల పల్లి లో పలువురు లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని ఆరు మండలాల పరిధిలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు మండల స్థాయి అధికారులు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి వితరణ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొండగట్టుపల్లి, ఎన్ ఎస్పి కొట్టాల, స్థానిక ఐఆర్టీ విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రిని సోమవారం స్థానిక యూనియన్ బ్యాంక్ క్యాషియర్ చంద్రకళ అందజేశారు. ఈ సందర్భంగా చంద్రకళ మాట్లాడు తూ మానవ సేవే... మాధవసేవ అని, ఇతరులకు తనకున్న దానిలో కొంత అందిం చాలన్న ఆలోచన, ప్రభుత్వ బడిలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు తన వంతు సాయం అందిం చాలన్న ఆలోచనతో విద్యార్థులకు అవస రమైన విద్యాసా మాగ్రిని అందజేశానని తెలిపారు. అవస రమైన వారికి తనకున్న దానిలో సాయం అందించి ఉన్నతమైన ఆలోచన కలిగిన చంద్రకళ సేవలు వెల కట్టలేనివని కొనియా డారు. కొండగట్టుపల్లి, ఎన్ఎస్పి కొట్టాలు, స్థానిక ఐఆర్టి కేంద్రం లోని విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, రైటింగ్ ప్యాడ్స్ వంటి వాటిని సొంత నిధులతో అంద జేయడం హర్షించదగ్గ విషయం అని ఎంఈఓ రమణప్ప పేర్కొ న్నారు. ఈ సందర్భం గా క్యాషియర్, దాత చంద్రకళను ఉపాధ్యా యులు సత్యనారా యణ, ఎంఈఓ రమణప్ప తదితరు ఉపాధ్యాయులు సన్మానించారు.



## మొదటిరోజు 93 శాతం పింఛన్ల పంపిణీ : ఎంపీడీవో



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ భరోసా పథకం కింద వివిధ వర్గాలకు ప్రభుత్వం మంజూరు చేసిన సామాజిక పింఛ న్ల సొమ్మును మొదటి రోజు 93శాతం పంపిణీ చేసినట్లు ఎంపీడీవో జి ఎన్ ఎస్ రెడ్డి తెలి పారు. ప్రభుత్వ ఆదే శాల మేరకు మండల వ్యాప్తంగా పలువురు మండల స్థాయి అధి కారులు ప్రజాప్రతి నిధులు నాయకులు సమన్వయంతో సచివాలయ సిబ్బంది సహకారంతో లబ్ధి దారులకు నేరుగా పింఛన్ల సొమ్ము అందజేశామన్నారు. మండల వ్యాప్తంగా వివిధ కేటగిరీల కింద 10,020 మంది లబ్ధిదారులు ఉండగా మొదటి రోజున 9029 మందికి సామాజిక పింఛన్ సొమ్ము అంద జేయడం జరిగింద న్నారు.

# రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తయారు చేయడమే లక్ష్యంగా పనిచేయాలి

## - రాష్ట్రాన్ని హెల్త్ కేర్‌లో ముందంజలో నిలపాలి - మంత్రి సత్యకుమార్ యాదవ్



అనంతపురం, మేజర్ న్యూస్ : రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తయారు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర ఆరోగ్యం %ు% కుటుంబ సంక్షేమం , వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో రాష్ట్ర స్థాయి స్టాప్ డయేరియా క్యాంపెయిన్ కార్యక్రమం ప్రారంభించడంపై హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డా.వెంకటేశ్వర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తో కలిసి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, డాక్టర్లు, సిబ్బంది, తదితరులతో రాష్ట్ర ఆరోగ్యం , కుటుంబ సంక్షేమం , వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ముందుగా నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. వైద్యో నారాయణో హరి అని మనమంతా చదువుకున్నామని, సమాజంలో డాక్టర్లకు మంచి గౌరవం ఉందని, భగవంతుడు అన్నిచోట్ల ఉండలేడు కాబట్టి తెల్ల కోటు వేసుకున్న డాక్టర్లను భూమి మీదకు పంపారని, అయితే వైద్యరంగంలో విలువలు తగ్గుతున్నాయని, అధికారులు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. వైద్యులంతా ప్రజలకు అందించే సేవలు ఎంతో వెలకట్టలేనివని, కోవిడ్ లాంటి విషమ పరిస్థితుల్లో ప్రాణాలను పణంగా పెట్టి అందించిన సేవలు ఈ జాతి గుర్తుపెట్టుకుంటుందన్నారు. జాతీయస్థాయిలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్రస్థాయిలో అనంతపురం జిల్లాలో రాష్ట్ర స్థాయి స్టాప్ డయేరియా క్యాంపెయిన్ ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్ర స్థాయి స్టాప్ డయేరియా క్యాంపెయిన్ : ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి స్టాప్ డయేరియా క్యాంపెయిన్ పోస్టర్లను మంత్రి, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, జిల్లా కలెక్టర్, తదితరులు ఆవిష్కరించారు. తదనంతరం మంత్రిని డిఎంహెచ్ఓ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, మెడికల్ టీం, తదితరులు శాలువా కప్పి సన్మానించారు. అంతకుముందు రెవెన్యూ భవనం ఎదుట డయేరియాపై డప్పు కళాకారులు పాటల ద్వారా అవగాహన కల్పించగా, మంత్రి, జిల్లా కలెక్టర్ తదితరులు తిలకించారు. ఆ తర్వాత రెవెన్యూ భవనంలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ పై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మలేరియా నివారణ, డెంగ్యూ నివారణ కార్యక్రమాలు అవగాహన గురించి మంత్రికి వివరించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, జిల్లా మలేరియా అధికారి ఓబులు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మణిక్యరావు, డిఎంహెచ్ఓ స్టాటిటికల్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, పిహెచ్సి, యూపీహెచ్సి, సిహెచ్సి మెడికల్ అధికారులు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శింగనమల నియోజకవర్గంలో పండుగలా పెన్షన్లు పంపిణీ

## - ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీని శింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా పండుగలా నిర్వహించినట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. సోమవారంశింగనమల మండల కేంద్రంలో పెన్షన్ పంపిణీ పై ఎమ్మెల్యే బండారు బండారు శ్రావణి శ్రీ మీడియాతో మాట్లాడారు.
మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో వృద్ధులతో కలిసి కేక్ కటింగ్ చేసి ఎమ్మెల్యే సంబరాల్లో పాల్గొన్నారు.ఇంటికి పెద్దకొడుకులా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును చూస్తున్న వృద్ధులు.దేశ చరిత్రలోనే ఒక ముఖ్యమంత్రి ఇంటికి వెళ్లి పెన్షన్ ఇవ్వడం ఎప్పుడు చూడలేం. నియోజకవర్గ వ్యాప్తంగా పెన్షన్ దారులకు రూ. 30కోట్ల 39 లక్షల రూపాయలు పంపిణీ చేసినట్లు తెలిపారు.రాజకీయ కక్షతో వృద్ధులకు పెన్షన్ కు అడ్డుపడిన వాటిని తిరిగి పెన్షన్ వచ్చేలా చేస్తామని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలాంటి యువతకు ఎంతోమందికి ఆదర్శమని,ఒక విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.పెన్షన్ పంపిణీ తో రాష్ట్రమంతా ఒక పండుగ వాతావరణం నెలకొంది. వృద్ధులు ,పెన్షన్ దారుల ముఖంలో ఆనందం చూస్తుంటే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేయాలని ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంఘం మాజీ అధ్యక్షుడు పసుపుల హనుమంత రెడ్డి, శ్రీరాంరెడ్డి,ఎంపీపీ దాసరి సునీత, మండల కన్వీనర్ అశోక్ కుమార్, రవీంద్ర,మాజీ కన్వీనర్ దండువారిపల్లి అది, ఓబుళపతి,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం...

## - పింఛన్లు అందజేసిన జనసేన నాయకులు బళ్లారి అనిల్ కుమార్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి అధికారం లోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీల్లో భాగంగా సంక్షేమ పింఛన్ల పెంపు అమలు చేయడం అభినందనీయమని జనసేన నాయకులు బళ్లారి అనిల్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం తపోవనం నారాయణ పురం పంచాయతీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు బళ్లారి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లను అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ.. ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఎన్ డి ఏ కూటమి నిలబెట్టుకుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సుధాకర్, వరలక్ష్మి, వెంకటలక్ష్మి రజిని తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా యూపీ ముఖ్యమంత్రి అఖిలేష్‌యాదవ్ పుట్టినరోజు వేడుకలు..

## - సమాజ్ వాదీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎంసి బాబా ఫకృద్దీన్...

## - నిరాశ్రయుల ఆశ్రమంలో పేదలకు పండ్లు పంపిణీ...

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : దేశంలో వెనుకబడిన వర్గాలకు ఒక మార్గదర్శిగా.. యువతకు రాజకీయాలలో స్ఫూర్తిని నింపే నాయకునిగా ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ దేశానికే గర్వకారణంగా నిలిచారని సమాజ్ వాదీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎంసి బాబా ఫకృద్దీన్ పేర్కొన్నారు. సోమవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి స్థానిక కమలానగర్ లోని నిరాశ్రయుల ఆశ్రమంలో నిరుపేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబా ఫకృద్దీన్ మాట్లాడుతూ అతి పిన్న వయసులోనే యూపి సీఎం గా బాధ్యతలు స్వీకరించి ఉత్తర ప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడిపించిన అఖిలేష్ యాదవ్ దేశానికే స్ఫూర్తి అని కొనియాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ నిజాం, భాస్కర్, గుజ్జల సురేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



తనకల్లు, మేజర్ న్యూస్ : కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు తనకల్లు మండలం దిగువ తొట్టిపల్లి పంచాయతీ ముల్లోళ్ళపల్లి, మబ్బు వారిపల్లి గ్రామాల నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేయడం జరిగింది. ఎన్డీఏ కూటమి సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్య క్రమం విజయవంతంగా అమలు చేస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, పింఛన్ లబ్ధిదారులు పాలాభిషేకం చేయడం జరిగింది. కార్యక్రమం లో తెలుగు యువత మండల అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, తొట్టి నారాయణరెడ్డి, తొట్టి కృష్ణా రెడ్డి, మబ్బు అనిల్ కుమార్ రెడ్డి, కొండా రెడ్డి, లొట్లారెడ్డి, గోపాల్ రెడ్డి, మాదం చెట్టి సుధాకర్, రామ చంద్ర, హసనాపురం శ్రీనివాసులు ,భీమన్న, అప్పల, సుభాష్ రెడ్డి, పంచాయితీ సిబ్బంది చిన్న కృష్ణ, పర్వన్ తదిత రులు పాల్గొన్నారు.

# వైద్య వ్యవస్థను గాడిలో పెట్టేందుకు చర్యలు

## - రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం , వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

అనంతపురం, మేజర్ న్యూస్ : లివైద్య వ్యవస్థను గాడిలో పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి అనంతపురం నగరంలోని ఐఎంఏ హాల్లో నిర్వహించిన డాక్టర్స్ డే వేడుకల్లో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం %ు% వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డా.వెంకటేశ్వర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ వైద్య వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, గాడి తప్పిన వ్యవస్థను గాడిలో పెట్టాలని, ఇందుకు డాక్టర్ల ప్రోత్సాహం చాలా అవసరమన్నారు. ఆరోగ్యశ్రీ, ఇతర వాటిలో కొన్ని అవకతవకలు జరిగాయని, వ్యవస్థలో లోపాల వల్ల అవి జరిగాయని, వాటిని సరి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రులకు, పీహెచ్సీలలో మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరుస్తామని, ఇందుకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లు అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మణిక్యరావు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ప్రెసిడెంట్ డా.మనోరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

